# ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
prajakshetram.in



అతి కొద్ది కాలంలోనే ఆదరణ పొందిన 'ప్రజాక్షేత్రం'
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని మండలాల వారిగా
నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా
రిపోర్టర్లు కావలెను
అనుభవం గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును
ప్రజాక్షేత్రం
కాల్ : 9177920459



సంపుటి - 01 | సంచిక - 205 | హైదరాబాద్ | శుక్రవారం | 08- 11 -2024 | పేజీలు - 6 | వెల.4/-


## బెంగళూరు చేరుకున్న హైడ్రా బృందం

- చెరువుల పునరుద్ధరణ తీరుపై అధ్యయనం
- వర్షాకాలంలో వరదల నివారణ చర్యలపైనా స్టడీ



**హైదరాబాద్,నవంబర్7(ప్రజాక్షేత్రం:**

బెంగళూరులో చెరువుల పునరుద్ధరణ తీరును హైడ్రా పరిశీలిస్తోంది. ఇక్కడ గొలుసుకట్టు చెరువులను పునరుద్ధరించారు. వీటిని పరిశీ లించేందుకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ బెంగళూరు చేరుకున్నారు. రెండు రోజుల పాటు ఆయన నగరంలో చెరువుల పునరుద్ధరణపై అధ్యయనం చేయనున్నారు. హైడ్రా అధికారులు బుధవారమే బెంగళూరు వెళ్లగా.. రంగనాథ్ గురువారం అక్కడికి చేరుకున్నారు. చెరువుల పనరుద్ధరణతో పాటు విపత్తు నిర్వహణపై వారు అధ్యయనం చేయనున్నారు. హైడ్రా అధికారులు తమ పర్యటనలో యలహంకలోని కర్ణాటక స్టేట్ నేచురల్ డిజాస్టర్ మానిటరింగ్ సెంటర్‌ను సందర్శించనున్నారు. అక్కడి సీనియర్ శాస్త్రవేత్తలతో విపత్తు నిర్వహణపై సమావేశమవుతారు. అనంతరం అక్కడి నుంచి సెన్సార్స్ సహాయంతో పర్యవేక్షిస్తున్న మురుగునీటి వ్యవస్థను పరిశీలిస్తారు. బెంగళూరు కోర్ సిటీలో ఉన్న చెరువులను సందర్శిస్తారు. రెండో రోజు పర్యటనలో లేక్ మ్యాన్ ఆఫ్ ఇండియా ఆనంద్ మల్లిగవాడ్‌తో రంగనాథ్ సమావేశం కానున్నారు. కర్ణాటక ట్యాంక్ కన్జర్వేషన్ డెవలప్‌మెంట్ అథారిటీ మిగతా 2లో...

## 11 నెలల్లోనే ప్రభుత్వంపై
# తీవ్ర వ్యతిరేకత

- పెనం నుంచి పొయ్యిలో పడ్డట్లుగా పరిస్థితి
- ధాన్యం కొనే దిక్కులేక రైతుల అవస్థలు
- దళారుతలో కుమ్మక్కయిన మిల్లర్లు
- సంస్థాగతంగా బిజెపి బలోపేతం చేయాలి
- ప్రజల సమస్యలపై ఎక్కడికక్కడ పోరాటాలు
- పార్టీ కార్యశాలలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**హైదరాబాద్,నవంబర్7(ప్రజాక్షేత్రం:**

రాష్ట్రంలో 11 నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చిందని కేంద్ర మంత్రి, భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చలేక పోయారని వివరించారు. అలాగే ఆరు గ్యారెంటీల అమలులో విఫలం అయ్యారని అన్నారు. సంస్థాగతంగా భాజపాను బలోపేతం చేసుకోవాలని కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆయన అధ్యక్షతన రాష్ట్ర పార్టీ కార్యాలయంలో సంస్థాగత ఎన్నికల పక్రియపై కార్యశాల నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు, రిటర్నింగ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈసందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం ధాన్యం కొనుగోలులో రైతులకు అన్యాయం చేస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాలు దివాలా తీశాయని చెప్పారు. భాజపాకు సంస్థాగత ఎన్నికల వ్యవస్థ ఊపిరి అని చెప్పారు. ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలన్నారు. మహిళ, యువత, రైతుల సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. సంస్థాగత ఎన్నికలకు తెలంగాణ బీజేపీ సిద్ధం అవుతుంది.. ఈ నెల 15 వరకు సభ్యత్వ సేకరణ కొనసాగుతుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. నేటితో మెంబర్ షిప్ డ్రైవ్ చివరి దశకు చేరుకుంది. బూత్ , మండల, జిల్లా కమిటీ ల ఎన్నికలపై మార్గ నిర్దేశర నిర్వహించేందుకు సిద్ధమైంది బీజేపీ. బూత్ కమిటీ ఎన్నికల షెడ్యూల్ పై చర్చ నిర్వహిస్తున్నారు ఈ నెల 15 నుండి 25 వరకు బూత్ కమిటీ ఎన్నికలు నిర్వహించేందుకు సన్నాహాలు సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే రాష్ట్ర , జిల్లా రిటర్నింగ్ అధికారుల నియామకం జరిగిన విషయం తెలిసిందే. తెలంగాణలో బీజేపీ సభ్యత్వం సుమారు 31 లక్షలు దాటిందని అంచనా వేస్తున్నారు. కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచం లోనే అతి పెద్ద పార్టీ బీజేపీ అన్నారు. రెగ్యులర్‌గా సంస్థాగత ఎన్నికల నిర్వహించుకుంటున్న మిగతా 2లో..

## 18 నుంచి బిసి కమిషన్ బహిరంగ విచారణలు

- కమిషన్ దృష్టికి వచ్చిన అంశాలపై నివేదిక



**హైదరాబాద్,నవంబర్7(ప్రజాక్షేత్రం:**

రాష్ట్రంలో వెనుకబడిన కులాల స్థితిగతులు తెలుసుకునేందుకు బీసీ కమిషన్ ఈ నెల 18వ తేదీ నుంచి బహిరంగ విచారణలు తిరిగి ప్రారంభించనుంది. తొలుత అక్టోబరులో జారీ చేసిన షెడ్యూలు ప్రకారం అక్టోబరు 28 నుంచి నవంబరు 13 వరకు ఉమ్మడి జిల్లాలు, కమిషన్ కార్యాలయంలో అన్ని వర్గాలతో విచారణలు నిర్వహించాల్సి ఉంది. హైకోర్టు ఆదేశాల మేరకు స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల కోసం ప్రభుత్వం ప్రత్యేక కమిషన్ వేసింది. అయితే, అప్పటికే బీసీ కమిషన్ ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, వరంగల్, కరీంనగర్ ఉమ్మడి జిల్లాల్లో బహిరంగ విచారణలు పూర్తిచేయగా... మిగిలిన జిల్లాల్లో ఈ పక్రియను నిలిపివేసింది. తాజాగా నల్గొండ, ఖమ్మం, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, హైదరాబాద్ జిల్లాల్లో ఈ నెల 18 నుంచి 26వ తేదీ వరకు విచారణలు నిర్వహించాలని నిర్ణయించింది. బహిరంగ విచారణ సమయంలో కమిషన్ దృష్టికి వచ్చిన వివిధ అంశాలను ప్రభుత్వానికి తెలపనుంది. ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలందరూ సహకరించి, తమ వివరాలు నమోదు చేయాలని కమిషన్ కోరింది. నిజామాబాద్ జిల్లాలో గ్రామాభివృద్ధి కమిటీలు బీసీ కులాల వారిని మిగతా 2లో...

## ఉద్యోగ నియామకాల ఎంపిక ప్రక్రియ

- మధ్యలో నిబంధనలు మార్చరాదు
- సుప్రీంకోర్టు కీలక తీర్పు

2లో



## వ్యాపారానికి కాదు.. గుత్తాధిపత్యానికి వ్యతిరేకం

- బిజెపి విమర్శలపై రాహుల్ స్పష్టీకరణ

2లో




## బెంగళూరులో బ్రిటన్ మాజీ ప్రధాని సందడి



2లో

## భుజాలు తడుముకుంటున్న కేటీఆర్

- అరాచకాలు బయటపడుతుంటే భయం పట్టుకుంది
- చట్టం తనపని తాను చేసుకు పోతుంది
- రైతులకు, నిరుద్యోగులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం
- తొర్రూరు మార్కెట్ కమిటీ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి



**మహబూబాబాద్,నవంబర్7(ప్రజాక్షేత్రం:**

'గుమ్మడి కాయల దొంగ అంటే.. భుజాలు ఎందుకు తడుముకుంటున్నవ్ కేటీఆర్..?' అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రశ్నించారు. కేటీఆర్.. నువ్వు చేసిన తప్పేంటో నీకు తెలుసు.. పడబోయే శిక్ష ఏంటో నీకు తెలుసు' అని అన్నారు. 11 నెలలుగా బీఆర్ఎస్ ప్రభుత్వ అరాచకాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయని అన్నారు. గురువారం తొర్రూర్ వ్యవసాయ నూతన మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార సభలో ఆయన మాట్లాడుతూ.. 'తల తాకట్టు పెట్టయిన డిసెంబర్ లోపు 13 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని అన్నారు. 'రుణమాఫీ అయ్యాక నీ తల ఏ టైర్ కింద పెడతావో ఆలోచించుకో' అని అన్నారు. తాను బీఆర్ఎస్‌లో చేరే సమయంలో కేసీఆర్‌ను తండ్రిలా భావించి కాళ్లు మిగతా 2లో..

## కేసీఆర్ ఆనవాళ్లను చెరిపేసే ప్రయత్నం

- విద్యార్థుల జీవితాలతో సీఎం రేవంత్ చెలగాటం : కేటీఆర్



**హైదరాబాద్, నవంబర్ 7(ప్రజాక్షేత్రం:**

కేసీఆర్ ఆనవాళ్లను చెరిపేసే ప్రయత్నంలో విద్యార్థుల ప్రాణాలతో రేవంత్ సర్కార్ చెలగాటమాడుతున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కేసీఆర్‌పై కక్షగట్టి గురుకుల, ఆశ్రమ పాఠశాల విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమా అని ప్రశ్నించారు. వరుసగా ఫుడ్ పాయిజన్ ఘటనలు చోటు చేసుకుంటున్నా సర్కార్ ఏం చేస్తున్నదని నిలదీశారు. విద్యార్థుల అవస్థలు రేవంత్ రెడ్డి కంటికి కనిపించడం లేదా అని, నిమ్స్ లో పేద పిల్లల హాహాకారాలు వినిపించడం లేదా మండిపడ్డారు. పది రోజులుగా ఫుడ్ పాయిజన్ ఘటనలు నిత్యకృత్యమై పేదల పిల్లలు గోడుగోడునా ఏడుస్తుంటే కనీసం సమీక్ష అయినా నిర్వహించావా అని ముఖ్యమంత్రిని ప్రశ్నించారు. మిగతా 2లో..

## గత జగన్ దుర్మార్గ పాలన వల్ల రాష్ట్రం వెనుకబాటు

- ఐదేళ్లు చేసిన పాపాల వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు
- విద్యుత్ ఉప కేంద్రాన్ని ప్రారంభించిన సీఎం చంద్రబాబు



**అమరావతి, నవంబర్ 7(ప్రజాక్షేత్రం:**

ఐదేళ్లు సీఎంగా జగన్ చేసిన పాపాలతో నేడు ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తోందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. గురువారం రాజధాని అమరావతి ప్రాంతంలో పర్యటించిన ఆయన తుళ్లూరు మండలం తాళ్లాయపాలెం గ్రామంలో నిర్మించిన విద్యుత్ ఉపకేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా చంద్రబాబు మాట్లాడుతూ.. జగన్ దుర్మార్గ పాలనతో రాష్ట్రం వెనకబడిందన్నారు. వైసీపీ పాపాలకు జనం బలవుతున్నారన్నారు. జగన్ చేసిన పాపాలకు బదులుగా మిగతా 2లో...

## నేడు యాదాద్రికి సీఎం రేవంత్

- పుట్టిన రోజు సందర్భంగా ప్రత్యేక పూజలు
- యాదాద్రి అభివృద్ధిపై అధికారులతో సమీక్ష
- వలిగొండ వద్ద మూసీపునరుజ్జీవ యాత్ర ప్రారంభం

**హైదరాబాద్,నవంబర్7(ప్రజాక్షేత్రం:**



తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తన పుట్టిన రోజును శుక్రవారం జరుపు కోనున్నారు. ఈ సందర్భంగా ఉదయం 8 గంటలకు ఆయన తన కుటుంబ సమేతంగా యాదాద్రికి వెళ్లనున్నారు. ఉదయం 8:45 గంటలకు యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి మిగతా 2లో..

ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
శుక్రవారం 08 నవంబర్ 2024

# పల్లెల్లో 'స్థానిక' సందడి

- సంక్రాంతి లోపు గ్రామాల్లో కొత్త పాలకులు
- మంత్రి పొంగులేటి ప్రకటనతో ప్రజల్లోకి ఆశావహులు
- రిజర్వేషన్లపై ఉత్కంఠ
- బలమైన అభ్యర్థులను బరిలో దింపేందుకు పార్టీల వ్యూహాలు
- జిల్లాలో 3,48,370 మంది ఓటర్లు



**చింతలమానేపల్లి, నవంబరు 07(ప్రజాక్షేత్రం):**

స్థానికసంస్థల ఎన్నికల సందడి మొదలైంది. ఎప్పుడు నోటిఫికేషన్ విడుదల అయినా పోటీలో ఉండేలా ఆశావాహులు సన్నద్ధమవుతున్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల కసరత్తులో భాగంగా వార్డులు, పంచాయతీల వారీగా ఓటరుజాబితా ఇప్పటికే విడుదల కావడంతో ఒక్కసారిగా పల్లెల్లో ఎన్నికల వాతావరణం వేడెక్కింది. ఓటరు జాబితా పట్టుకుని ఆశావాహ నేతలు సామాజికవర్గాల వారీగా లెక్కలు వేసుకుంటున్నారు. రిజర్వేషన్లు ఖరారు అయిన తరువాత అందుకు అనుగుణంగా ఆయాపంచాయతీలు, వార్డులనుంచి అభ్యర్థులను బరిలో దింపేందుకు ప్రధానరాజకీయ పార్టీలు కసరత్తు చేస్తున్నాయి. అదే విధంగా ఏ సమయంలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసినా సమర్థవంతంగా నిర్వహించేందుకు అ?ధికారయంత్రాంగం సైతం సిద్ధ మవుతున్నట్లు అధికారులు తెలుపుతున్నారు.

**రిజర్వేషన్లపై ఉత్కంఠ..**

పంచాయతీ ఎన్నికలతోపాటు స్థానిక సంస్థలు, మున్సిపల్ ఎన్నికలను ప్రభుత్వం సంక్రాంతి పండుగ లోపు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లు ఇటీవల మంత్రి పొంగులేటి వ్యాఖ్యానించారు. దీంతో పాటు ప్రభుత్వం కులగణన సర్వే చేపడుతోంది. ఈ సర్వే ఆధారంగా బీసీ రిజర్వేషన్లు నిర్ణయించనుంది. ఈ ప్రక్రియ పూర్తికాగానే పంచాయతీ ఎన్నికలకు సంబంధించి రిజర్వేషన్లు చేపట్టనున్నట్లు విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. దీంతో పంచాయతీ రిజర్వేషన్లు ఎలా ఉండబోతున్నాయి అన్నదానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

**ప్రజల్లోకి ఆశావాహులు..**

త్వరలో గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగే అవకాశం ఉండడంతో సర్పంచ్‌గా పోటీ చేయాలనుకునే ఆశావాహులు ప్రజల మద్దతు కూడగట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇందుకోసం ఆశావహులు ప్రజల్లోనే ఉంటూ గ్రామాల్లో చిన్నాచితక శుభ, అశుభ కార్యక్రమాలకు హాజరవుతూ ప్రజల దృష్టిని ఆకర్షించే ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఎన్నికలు ఎప్పుడు నిర్వహించినా తాము పోటీల్లో ఉంటామనే సంకేతాలు ఇస్తున్నారు. కొన్నిచోట్ల ప్రజల్లో పేరున్న తాజామాజీలు మళ్లీ ప్రజల మధ్యే ఉంటుండగా మరికొన్ని చోట్ల అధికారపార్టీకి చెందిన నాయకులు ప్రభుత్వం తమదేని తాము ఉంటేనే పనులు అవుతాయని ప్రజలకు దగ్గరయ్యే ప్రయత్నాలు చేస్తున్నారు. ఒక్కోగ్రామంలో నలుగురైదుగురు ప్రయత్నాలు చేస్తున్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రెండు పర్యాయాలు జరిగిన ఎన్నికల్లో అదే పార్టీకి చెందిన సర్పంచ్‌లే 90శాతం నెగ్గారు. ప్రస్తుతం కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉండడంతో ఈ సారి తమను ఆదరిస్తారని కాంగ్రెస్‌శ్రేణులు ప్రజలకు దగ్గరయ్యే ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నాయి. జిల్లాలో ఇటీవల అధికారులు వెలవరించిన ఓటరు తుదిజాబితాల్లో 3,48,370మంది ఓటర్లు ఉన్నట్లు వెలువరించగా గతపంచాయతీ ఎన్నికలతో పోలిస్తే 79,412మంది ఓటర్లు పెరిగారు. పంచాయతీ ఎన్నికలకు ముందు జిల్లాలో 2,68,917మంది ఓటర్లు ఉండగా వీరిలో 1,36,074మంది పురుషులు, 1,32,810మంది మహిళలు, ఇతరులు 38మంది ఉన్నారు. జిల్లాలో 335గ్రామపంచాయతీలు ఉండడంతో గతంలో 50శాతం మహిళలకు రిజర్వేషన్ కల్పించారు.

| మండలం | పురుషులు | స్త్రీలు | ఇతరులు | మొత్తం |
|---|---|---|---|---|
| ఆసిఫాబాద్ | 14762 | 14979 | 0 | 29741 |
| బెజ్జూరులో | 11608 | 11878 | 2 | 23488 |
| చింతలమానేపల్లి | 12016 | 11684 | 0 | 23700 |
| దహెగాం | 10858 | 10894 | 0 | 21752 |
| జైనూరు | 11779 | 12235 | 0 | 24014 |
| కాగజ్‌నగర్ | 22387 | 21720 | 2 | 44109 |
| కెరమెరి | 11984 | 11665 | 1 | 23650 |
| కౌటాల | 13597 | 13298 | 1 | 26896 |
| లింగాపూర్ | 5018 | 5359 | 0 | 10377 |
| పెంచికలపేట | 6231 | 6044 | 0 | 12275 |
| రెబ్బెన | 14381 | 13950 | 0 | 28331 |
| సిర్పూర్(టి) | 10892 | 10964 | 1 | 21857 |
| సిర్పూర్(యూ) | 5748 | 6326 | 2 | 12076 |
| తిర్యాణి | 8738 | 9122 | 4 | 17864 |
| వాంకిడి | 14298 | 13939 | 3 | 28240 |
| మొత్తం | 1,74,297 | 1,74,057 | 16 | 3,48,370 |

## 11 నెలల్లోనే ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత

మెదటిపేజీ తరువాయి

పార్టీ బీజేపీ అని తెలిపారు. తెలంగాణలో సుమారు 35 లక్షలు చేరుకుందని అన్నారు. ఈ నెల 15 వరకు సభ్యత్వ సేకరణ కొనసాగుతుందన్నారు. వివిధ స్థాయిల్లో బీజేపీ కమిటీల్లో 30శాతం కొత్త వారికి అవకాశం ఇచ్చారని తెలిపారు. బూత్ నుండి జాతీయ స్థాయి వరకు సమర్థులైన వారితో కమిటీ వేసినట్లు వెల్లడించారు. బీజేపీలో కొత్త వారిని చేర్పించాలని, భాగస్వామ్యులను చేయాలన్నారు. ఇతర పార్టీల్లో ఏమీ జరుగుతుంది తెలుసు. కుటుంబాల ఆధారంగా నడిచే పార్టీ లు అవి. ఆ పార్టీ లకి తరవాత ప్రెసిడెంట్ అవుతారో ముందే చెప్పొచ్చని తెలిపారు. బీజేపీ మాత్రం ప్రజాస్వామ్యంగా ముందుకు వెళ్తుంది? ఎవరైనా పార్టీ లో అధ్యక్షులు కావొచ్చన్నారు. ఇకపోతే తెలంగాణ పరిస్థితి పెనం నుండి పొయ్యి లో పడ్డట్టు అయిందన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అవుతుంది. ఒక కొత్త పెన్షన్ ఇవ్వలేదని మండిపడ్డారు. అప్పులు మాత్రం విపరీతంగా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల పక్షాన పోరాటం చేయాలని కిషన్ రెడ్డి తెలిపారు. ఒక వైపు సంస్థాగత అంశాల పై దృష్టి పెడుతూనే.. రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలన్నారు. ప్రజలకు అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. ధాన్యం కొనుగోలు కి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వం మిల్లర్లు, మధ్య దళారులతో కుమ్మక్కు అయ్యి రైతులకు నష్టం కలిగిస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి మాటలు కోటలు దాటుతున్నాయి కానీ పనులు మాత్రం జరగడం లేదన్నారు. ఇక్కడ ఇచ్చిన హామీలు అమలు చేసినట్టు మహారాష్ట్రలో దుర్మార్గంగా ప్రకటనలు ఇచ్చుకుంటున్నారు.

## 18 నుంచి బిసి కమిషన్ బహిరంగ విచారణలు

మెదటిపేజీ తరువాయి

సామాజికంగా బహిష్కరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీసీ కమిషన్ పేర్కొంది. ఆ కమిటీలపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ డీజీపీకి లేఖ రాయనుంది. బోగస్ కుల ధ్రువీకరణ పత్రాలు పొందిన వారిపైనా చర్యలు తీసుకోవాలని కోరనుంది. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లకు సంబంధించి గత, ప్రస్తుత కమిషన్లు చేసిన అధ్యయన వివరాలను కొత్తగా ఏర్పాటైన ప్రత్యేక కమిషన్ తెలుసుకుంది. పొరుగు రాష్ట్రాల కమిషన్లు.. రిజర్వేషన్ల ను ఎలా ఖరారు చేశాయి? ప్రస్తుత పరిస్థితులు, ఇతర వివరాలు అడిగింది. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లపై ఏర్పాటైన బూసాని వెంకటేశ్వరరావు నేతృత్వంలోని ప్రత్యేక కమిషన్..ను తెలంగాణ బీసీ కమిషన్ ఛైర్మన్ జి.నిరంజన్, సభ్యులు జయప్రకాష్, సురేందర్, బాలలక్ష్మిలను కలిసింది. బీసీ రిజర్వేషన్లకు సంబంధించి అందుబాటులో ఉన్న సమాచారంపై ఆరా తీసింది. అంతకుముందు ప్రత్యేక కమిషన్ ఛైర్మన్‌గా బూసాని వెంకటేశ్వర రావు బాధ్యతలు స్వీకరించారు. సంక్షేమభవన్ నాలుగో అంతస్తులో కమిషన్ కార్యకలాపాలు కొనసాగనున్నాయి. ప్రభుత్వం నిర్ణయించిన గడువులోగా నివేదిక తయారు చేస్తామని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. ప్రత్యేక కమిషన్ కార్యదర్శిగా బి.సైదులు బాధ్యతలు తీసుకున్నారు.

## వ్యాపారానికి కాదు.. గుత్తాధిపత్యానికి వ్యతిరేకం

**న్యూఢిల్లీ,నవంబర్7ప్రజాక్షేత్రం:**

తాను వ్యాపార వ్యతిరేకిని కాదని, కేవలం గుత్తాధిపత్యాన్ని మాత్రమే వ్యతిరేకిస్తానని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. తనను వ్యాపార వ్యతిరేకిగా చిత్రీకరించేందుకు భాజపా ప్రయత్నాలు చేస్తోందన్నారు. అందుకే 'ఓ విషయంపై స్పష్టతనివ్వాలని అనుకుంటున్నట్లు వెల్లడించారు. వ్యాపారంలో గుత్తాధిపత్యం కారణంగా మిగతా వారు అవకాశాలు కోల్పోతారని అన్నారు. భాజపా లోని కొందరు వ్యక్తులు నన్ను వ్యాపార వ్యతిరేకిగా చిత్రీకరిస్తున్నారు. ఉద్యోగాల కల్పన, వ్యాపారానికి, ఆవిష్కరణలకు, పోటీతత్వానికి మద్దతు ఇస్తానని అన్నారు. నేను వ్యాపార వ్యతిరేకిని అస్సలే కాదు. గుత్తాధిపత్యానికి, మార్కెట్ నియంత్రణ శక్తులకు వ్యతిరేకం అన్నారు. కేవలం వేళ్ల సంఖ్యలో వ్యక్తులు ఆధిపత్యం చెలాయించడానికి తాను పూర్తిగా విరుద్ధం అన్నారు. మేనేజిమెంట్ కన్‌స్టలెంట్‌గా నా కెరీర్‌ను ప్రారంభించా. వ్యాపార విజయానికి అవసరమైన అంశాలను అర్థం చేసుకోగలను' అని పేర్కొంటూ సోషల్ మీడియాలో రాహుల్ గాంధీ ఓ వీడియో పోస్టు చేశారు. దేశంలో కొందరు వ్యాపారవేత్తలు గుత్తాధిపత్యం చెలాయిస్తున్నారని ఇటీవల ఓ ఆంగ్ల వార్తా పత్రికకు రాసిన వ్యాసంలో రాహుల్ పేర్కొన్నారు. మార్కెట్‌ను నియంత్రిస్తున్న అటువంటి శక్తుల వల్ల అనేక వ్యాపారాలు క్షీణించాయని, ఉద్యోగాల సృష్టి కూడా కష్టమయ్యిందని అభిప్రాయపడ్డారు. అనేకమంది యువ వ్యాపారవేత్తలు ఇటువంటి గుత్తాధిపత్యాన్ని చూసి భయపడుతున్నారంటూ వ్యాఖ్యానించారు. దీనిపై భాజపా నుంచి విమర్శలు వ్యక్తం కావడంతో రాహుల్ దీనిపై వివరణ ఇచ్చారు.

## బెంగళూరులో బ్రిటన్ మాజీ ప్రధాని సందడి

**బెంగళూరు,నవంబర్ 7ప్రజాక్షేత్రం:**

బ్రిటన్ మాజీ ప్రధాని, భారత సంతతికి చెందిన రిషి సునాక్ బెంగళూరులో మెరిశారు. తన భార్య అక్షతా మూర్తితో కలిసి ఓ కాఫీ షాప్‌లో సందడి చేశారు. స్థానికులతో ఫొటోలు, సెల్ఫీలు దిగుతూ ఆకట్టుకున్నారు. రిషి సునాక్, ఆయన భార్య అక్షతా మూర్తి ఇటీవలే బెంగళూరులోని థర్డ్ వేవ్ కాఫీ షాప్‌లో కాఫీ డేట్‌ను ఆస్వాదించారు. ఇద్దరూ టేబుల్ వద్ద కాఫీని ఎంజాయ్ చేస్తూ సరదాగా కబుర్లు చెప్పుకుంటూ కనిపించారు. ఆ సమయంలో కాఫీ షాప్‌కు వెళ్లిన స్థానికులు రిషి సునాక్ జంటను చూసి థ్రిల్ అయ్యారు. వారితో ఫొటోలు, సెల్ఫీలు దిగేందుకు ఎగబడ్డారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. కాగా, రిషి సునాక్ 2022 నుంచి 2024 వరకు యూకే ప్రధాన మంత్రిగా పనిచేసిన విషయం తెలిసిందే. ఇటీవలే జరిగిన ఎన్నికల్లో రిషి సునాక్ పార్టీ ఓటమి చవి చూసింది. ఇన్ఫోసిస్ సంస్థ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి, సుధామూర్తి కుటుంబం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఎంతో విజయవంతంగా ఓ సాఫ్ట్‌వేర్ సంస్థను నడుపుతున్నప్పటికీ సాదాసీదా జీవితాన్ని గడుపుతుంటారు. వీరి కుమార్తే అక్షతా మూర్తి. అక్షత.. రిషి సునాక్‌కు ప్రేమ వివాహం చేసుకుంది. రిషి యూకే ప్రధానిగా ఉన్న సమయంలో అక్షతా మూర్తి బెంగళూరు వీధుల్లో తన తండ్రితో కలిసి షాపింగ్ చేసిన విషయం తెలిసిందే. తండ్రి నారాయణమూర్తి, తల్లి సుధామూర్తి, ఇద్దరు కుమార్తెలు అనౌష్క, కృష్ణతో కలిసి నగరంలోని రాఘవేంద్ర మఠాన్ని సందర్శించారు. అయితే, ఆ టైంలో ఎలాంటి భద్రత లేకుండా సాధారణ పౌరుల్లా అక్కడ మొత్తం కలియతిరగడం అప్పట్లో హాట్‌టాపిక్‌గా మారింది. అంతేకాదు పలు సందర్భాల్లోనూ వీరు సిలికాన్ సిటీలో సందడి చేశారు.

## బెంగళూరు చేరుకున్న హైడ్రా బృందం

మెదటిపేజీ తరువాయి

చట్టం 2014పై చర్చించనున్నారు. ఆ తర్వాత ఎలక్ట్రానిక్ సిటీ సమీపంలోని మార్గందోన్హళ్లీ చెరువు, ఇన్ఫోసిస్ సంస్థ అభివృద్ధి చేసిన చెరువులను సందర్శించి అక్కడ అమలు చేసిన ఉత్తమ విధానాలు, సాంకేతికతను తెలుసుకోనున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ నగరంలో ఐదు చెరువులను పునరుద్ధరించాలని ఇటీవల ఆదేశించిన నేపథ్యంలో హైడ్రా ఆ దిశగా చర్యలను వేగవంతం చేసింది. కర్ణాటక ప్రభుత్వంతో పాటు సీఎస్ఆర్ కింద కొన్ని కంపెనీలు అభివృద్ధి చేసిన చెరువులను మూడు రోజుల పాటు స్టడీ చేయనున్నారు. తక్కువ ఖర్చుతో కర్ణాటక ప్రభుత్వం బెంగుళూరు లో 35 చెరువులను అభివృద్ధి చేసింది. చెరువుల పరిరక్షణకు, తీసుకుంటున్న చర్యలపై.. హైడ్రా బృందం క్షేత్రస్థాయిలో పరిశీలిస్తోంది. కమిషనర్ ఏవీ రంగనాథ్‌తో పాటు పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పర్యటిస్తున్నారు. పర్యటన ముగించుకొని వచ్చిన తర్వాత సిటీలో మొదటి దశలో నాలుగు చెరువుల ప్రక్షాళనపై ఫోకస్ పెట్టనున్నారు. బాచుపల్లి ఎర్రగుంట చెరువు, మాదాపూర్ సున్నం చెరువు, కూకట్ పల్లి నల్ల చెరువు, రాజేంద్రనగర్ అప్ప చెరువులకు హైడ్రా పునరుజ్జివం తేనుంది. బెంగళూరులో చెరువుల పునరుజ్జీవనంపై క్షేత్ర స్థాయిలో స్థితిగతులను అధ్యయనం చేయడం, మురుగునీరు స్వచ్ఛంగా మార్చడం, డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌లో అనుసరించిన విధానాలను పరిశీలించనుంది. అలాగే భారీ వర్షాలు పడినప్పుడల్లా హైదరాబాద్ మహానగరాన్ని వరద నీరు ముంచెత్తడం, ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేం దుకు బెంగళూరు డిజాస్టర్ మేనేజ్మెంట్ నిపుణులతో హైడ్రా అధికారులు సమావేశం కానున్నట్లు సమాచారం.

## నేడు యాదాద్రికి సిఎం రేవంత్

మెదటిపేజీ తరువాయి

ఆలయంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు చేయనున్నారు. ఉదయం 10 గంటలకు యాదాద్రి అధికారులతో ఆలయ అభివృద్ధిపై సీఎం సమీక్ష నిర్వహించనున్నారు. అనంతరం మూసి పునరుజ్జీవ ప్రజా చైతన్య పాదయాత్ర ప్రారంభించనున్నారు. మధ్యాహ్నం 1 గంటకు వలిగొండ మండలం సంగెం నుంచి సీఎం రేవంత్ రెడ్డి ప్రజా చైతన్య పాదయాత్ర చేపడుతారు. మూసీ పరివాహక ప్రాంతంలో 6కిలోమీటర్లు పాదయాత్ర చేయనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగానే భీమలింగం, ధర్మారెడ్డి కాల్వలను సందర్శించనున్నారు. అనంతరం మూసి పరివాహక ప్రాంత రైతులతో సమావేశం కానున్నారు. రైతుల యోగా క్షేమాలు అడిగి తెలుసుకోనున్నారు. రైతులతో సమావేశం అనంతరం తిరిగి హైదరాబాద్ చేరుకోనున్నారు. ఈ కార్యక్రమ ఏర్పాట్లను ఎంపీ చామల కిరణ్ కుమార్, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ పర్యవేక్షిస్తున్నారు.

## ఉద్యోగ నియామకాల ఎంపిక ప్రక్రియ

మెదటిపేజీ తరువాయి

న్యూఢిల్లీ,నవంబర్7(ఆర్ఎన్ఎ): సుప్రీంకోర్టు గురువారం కీలక నిర్ణయం తీసుకుంది. ఉద్యోగ నియామకాలకు సంబంధించి ఎంపిక పక్రియ ప్రారంభమైన తర్వాత ప్రభుత్వ ఉద్యోగాల్లో నియామకాలకు సంబంధించిన నిబంధనలను మార్చలేమని కోర్టు పేర్కొంది. పోస్టుల ఎంపిక పక్రియ ప్రారంభమైన తర్వాత నియమాలను మధ్యలో మార్చలేమని సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనం తీర్పు చెప్పింది. ఈ కేసు రాజస్థాన్ హైకోర్టులో ఓ ప్రభుత్వ పోస్టు రిక్రూట్‌మెంట్‌కు సంబంధించినది. ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ మేరకు తీర్పుల చెప్పింది. సీజేఐ చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఈ నిర్ణయం తీసుకుంది. జస్టిస్ హ్రిషికేశ్ రాయ్, జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ పంకజ్ మిత్తల్, జస్టిస్ మనోజ్ మిశ్రా బెంచ్ ఈ తీర్పును వెలువరించింది. 2008లో కె.మంజుశ్రీ వర్సెస్ ఆంధ్రప్రదేశ్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును బెంచి సమర్థించింది. ఆ కేసు తీర్పు సరైనదని.. దానిని తప్పు అని చెప్పడానికి అవకాశం లేదని పేర్కొంది. 'ప్రభుత్వాలు నియామక పక్రియకు ముందే నిబంధనలు సిద్ధం చేసి ఆ తర్వాతే అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానించాలి. చివరికి ఖాళీలను పూరించిన తర్వాత ఆ పక్రియ ముగుస్తుంది. నిబంధనలు మార్చొచ్చని ముందుగానే చెబితే పర్వాలేదు. నియామక పక్రియ నిబంధనలు ఎవరికి నచ్చినట్లు వారు మార్చడానికి వీల్లేదు. కచ్చితంగా రాజ్యాంగంలోని ఆర్టికల్ 14కు అనుగుణంగా ఉండాల్సిందే. ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఉండాలి. మధ్యలో నిబంధనలు మార్చి అభ్యర్థులను ఇబ్బందిపెట్టరాదు.' అని ధర్మాసనం పేర్కొంది.

## భుజాలు తడుముకుంటున్న కేటీఆర్

మెదటిపేజీ తరువాయి

మొక్కానని అన్నారు. కానీ తడిగుడ్డతో గొంతు కోశారని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు నాలుగు గోడల మధ్య కాళ్లు పట్టుకొనే అవసరం లేదని అన్నారు. ఎర్రబెల్లి దయాకర్ రావు 'పొంగులేటి హోం మంత్రా.. అలా ఎందుకు మాట్లాడుతున్నారు' అని అంటున్నారని, తాను క్యాబినెట్ మంత్రినని, అన్ని విషయాలూ మాట్లాడుతానని అన్నారు. కేటీఆర్ పాదయాత్ర చేస్తానని అంటున్నారని, పాదయాత్ర చేస్తారో.. మోకాళ్ల యాత్ర చేస్తాడో నిర్ణయం ఆయనే తీసుకోవాలని పొంగులేటి ఎద్దేవా చేశారు. తాను ఆ పార్టీ, ఈ పార్టీ నేతలను అరెస్టు చేస్తారని ఎక్కడా చెప్పలేదని తెలిపారు. దానికి శ్రీనివాస్ రెడ్డి అదాని కాళ్లు మొక్కాడని ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. తనకు చట్టం తెలుసునని, ఎప్పుడు, ఎక్కడ ఏం జరగాలో అది జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ హాట్ కామెంట్స్ చేశారు. రాష్ట్ర ప్రజలు మార్పు కావాలని ఇందిరమ్మ రాజ్యం తీసుకొచ్చారని అన్నారు. గత ప్రభుత్వం 7 లక్షల 19 కోట్ల రూపాయలు అప్పు చేసి ఇప్పుడు విమర్శలు చేస్తున్నారు.. ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం మీద బావ బావమరిది తప్పుడు ప్రచారు చేస్తున్నారని దుయ్యబట్టారు. ప్రత్యక్షంగా రైతుల కోసం ఇప్పటి వరకు రూ. 18 వేల కోట్లు రుణమాఫీ చేశాం.. మిగతా 12 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని మంత్రి పొంగులేటి తెలిపారు. బావ బావమరిది తల ఎక్కడ పుట్టుకుంట్టారో అప్పుడు చెప్పుతామని అన్నారు. పేదల పక్షపాతి ప్రభుత్వం కాబట్టి రైతుబంధు కొంచెం ఆలస్యమవుతుందని మంత్రి అన్నారు. తాము ఇచ్చే స్మార్ట్ కార్డు ప్రభుత్వం ఇచ్చే ప్రతి పథకానికి అని తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన తర్వాత ధరణిలో విదేశాల సంస్థలకు ఇచ్చిన భూమిని మళ్ళీ తీసుకొస్తున్నాం.. దేశంలో ఎక్కడ లేనటువంటి కొత్త రెవెన్యూ చట్టాన్ని తీసుకొస్తున్నామని పేర్కొన్నారు. తప్పు చేస్తే పేదవాడి సొమ్మును కొల్లగొడితే పేదవాడికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. గుమ్మడికాయ దొంగ అంటే కేటీఆర్ ఎందుకు భయపడుతున్నావో చెప్పాలన్నారు. నీవు ఎందుకు పాదయాత్ర చేస్తున్నావో ప్రజలకు చెప్పాలని తెలిపారు. మనిషిని మనిషిలా గౌరవించని మీరు.. పదవిపోయే సరికి ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. చట్టానికి తెలుసు.. ఎప్పుడు, ఎక్కడ ఏమి జరగాలో తెలుసు.. త్వరలో చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని మంత్రి పొంగులేటి తెలిపారు. రైతులకిచ్చిన మాటని తుచ తప్పకుండా చేస్తామన్నారు. రైతన్నలకి, నిరుద్యోగులకు ఈ ప్రభుత్వం చిత్త శుద్ధితో పని చేస్తుందని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల వరకు కొత్త పింఛన్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు అన్ని పథకాలు ఇచ్చి తీరుతామని మంత్రి పొంగులేటి తెలిపారు. కార్యక్రమంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి అనుమాండ్ల ఝాన్సీరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి అలాగే ప్రభుత్వా విప్ రామచంద్రు నాయక్, ఎమ్మెల్యే మురళీ నాయక్, ఎంపీలు, బలరాం నాయక్, కడియం కావ్య పాల్గొన్నారు.

## కేసీఆర్ ఆనవాళ్లను చెరిపేసే ప్రయత్నం

మెదటిపేజీ తరువాయి

విద్యాశాఖను అంటిపెట్టుకొని 11 నెలల్లో మీరు పీకిందేమిటని మండిపడ్డారు. ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థులను అవస్థలకు గురి చేశారన్నారు. గురుకులాలకు తాళం పడేలా చేశారని, ప్రాథమిక పాఠశాలలకు శీతాకాలంలోనే ఒంటిపూట పెట్టారని దుయ్యబట్టారు. సకల జనులను కాంగ్రెస్ పార్టీ కన్నీళ్లుపెట్టిస్తున్నదని విమర్శించారు. మార్పుకు ఓటేసిన ఫలితం తెలంగాణను వెంటాడుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**పలికిమాలిన పాలనలో పల్లె, పట్టణ ప్రగతి లేదు : కేటీఆర్**

కేసీఆర్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన పల్లె, పట్టణ ప్రగతి కార్యక్రమంతో రాష్ట్రంలోని పల్లెలు, పట్టణాల రూపురేఖలు మారిపోయాయి. తెలంగాణ తొలి పాలకుడి ఆశయాలను రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ సర్కార్ నీరుగార్చడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఈ పనికిమాలిన పాలనలో పల్లె ప్రగతి లేదు.. పట్టణ ప్రగతి లేదని విమర్శించారు. ముందుచూపు లేని ముఖ్యమంత్రితో రాష్ట్రానికే అతీగతీ లేదని దుయ్యబట్టారు. 'పల్లె ప్రగతి' వల్ల మొన్నటి దాకా మురిసిన పల్లెలు.. నేడు మురికి కూపాలను తలపిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణ ప్రగతితో పరుగులు తీసిన పట్టణాలు, నేడు సమస్యలకు నిలయాలుగా మారుతున్నాయని ఫైరయ్యారు. ఒకప్పుడు పల్లె కన్నీరు పెడుతుంది అని పాడుకున్నాం.. ఇప్పుడు పట్టణాలు విలవిలలాడుతున్నాయని బాధపడే దుస్థితి దాపురించిందని విమర్శించారు. ఈ మార్పు మాకొద్దు అనే నినాదం మొదలైందని, కాంగ్రెస్‌ను కూకటివేళ్లతో పెకిలించే రోజు దగ్గరపడిందని ఎక్స్ వేదికగా చెప్పారు.

## గత జగన్ దుర్మార్గ పాలన వల్ల రాష్ట్రం వెనుకబాటు

మెదటిపేజీ తరువాయి

ఓటర్లు ఎన్నికల్లో వాతలు పెట్టి ఇంటికి పంపించారన్నారు. దుర్మార్గులకు అధికారం ఇవ్వడమే ప్రజలు చేసిన తప్పన్నారు. కేంద్రం ఇచ్చిన నిధులను గత వైసీపీ ప్రభుత్వం దారి మళ్లించిందని, దీంతో కేంద్రం నిధులు ఇవ్వని పరిస్థితిని తీసుకొచ్చారన్నారు. పోలవరం డయాఫ్రమ్ వాల్‌ను నాశనం చేశారని చంద్రబాబు విమర్శించారు. జగన్ అరాచక పాలనతో పోలవరం వెనక్కి వెళ్లిందన్నారు. రాష్ట్రంలో రహదారులను గోతుల మయం చేశారన్నారు. అభివృద్ధిని పక్కనపెట్టి గత వైసీపీ ప్రభుత్వం ప్రజల సొమ్మును దోచుకుందని ఆరోపించారు. తాను సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత నుంచి విద్యుత్తు ఛార్జీలు పెరగవని తాను హామీ ఇస్తున్నట్లు తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం చేసిన తప్పుల కారణంగానే ఇటీవల విద్యుత్తు ఛార్జీలు పెరిగాయన్నారు.

**అభివృద్ధి పనులకు శ్రీకారం..**

రాజధాని ప్రాంతం అభివృద్ధి కోసం 400 కేవీ విద్యుత్ సరఫరా లైన్లు శాశ్వత మళ్లింపు పనులను ముఖ్యమంత్రి ప్రారంభించారు. రాష్ట్రంలో అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా అందించేదుకు రూ.505 కోట్లతో నిర్మించిన జీఐఎస్ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను చంద్రబాబు ప్రారంభించడంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా రూ. 5407 కోట్లతో నిర్మించిన సబ్ స్టేషన్లకు వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. ఎన్టీఆర్ జిల్లా, గుంటూరు, చిత్తూరు, నంద్యాల, శ్రీ సత్య సాయి, శ్రీకాకుళం, అనకాపల్లి, కృష్ణా, ప్రకాశం, తిరుపతి, కడప జిల్లాల్లో విద్యుత్ సబ్ స్టేషన్లను సీఎం చంద్రబాబు చేతుల మీదుగా వర్చువల్‌గా ప్రారంభించారు. సీఆర్డీయే పరిధిలో భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా తాళ్ళాయాపాలెంలో 400 కేవీ విద్యుత్తు సబ్‌స్టేషన్‌ను నిర్మించారు. ఆర్థిక అభివృద్ధి సాధించడంలో 24.7 గంటలు విద్యుత్ సరఫరా కీలక పాత్ర పోషించనుంది.రాజధాని ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం క్రమక్రమంగా అడుగులు ముందుకు వేస్తోంది. ఇందులో భాగంగా రాజధాని ప్రాంతంలో తాళ్లాయపాలెంలో 400/220 కెవి గ్యాస్ ఇన్సులేటెడ్ విద్యుత్ ఉపకేంద్రాన్ని సర్కార్ నిర్మించింది. ఈ కేంద్రాన్ని ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్ తాళ్లాయపాలెంలో ఏర్పాటు చేసింది. ఇప్పటి వరకు రాజధాని ప్రాంతానికి 220/132/33కేవీ తాడికొండ కేంద్రం నుంచి కరెంట్ సరఫరా అవుతోంది. ప్రస్తుతం నిర్మించిన 400/220 విద్యుత్ కేంద్రంతో పాటు నేలపాడులో 220/33 కేవీ విద్యుత్ కేంద్రాన్ని కూడా నిర్మించాలని సర్కార్ నిర్ణయించింది. వీటి ద్వారా రాజధాని ప్రాంతంలోని అన్ని ప్రాంతాలకు విద్యుత్ సరఫరా అవుతుంది.

## విజయసాయిరెడ్డితో వాసుపల్లి కలయిక...



**విశాఖపట్నం, నవంబర్ 7(ప్రజాక్షేత్రం):**

ఉత్తరాంధ్ర జిల్లాల సమన్వయకర్త విజయ సాయి రెడ్డిని గురువారం ఉదయం విశాఖలో జరిగిన ఓ కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ కలిశారు. నూతనంగా ఉత్తరాంధ్ర జిల్లాలకు ఇన్చార్జిగా విజయసాయిరెడ్డి నియమితులైన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ పుష్పగుచ్ఛం అందజేశారు. ప్రస్తుత కేంద్ర రాష్ట్ర రాజకీయ అంశాల పట్ల కాసేపు ముచ్చటించారు. అలాగే వైసిపి పూర్వవైభవం, పార్టీ అభివృద్ధి భవిష్యత్తు కార్యాచరణ వివిధ రాజకీయేతర విషయాలపై మాట్లాడుకున్నారు.

## శ్రీవారి సేవలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ దంపతులు



**విశాఖపట్నం, నవంబర్ 7(ప్రజాక్షేత్రం):**

దక్షిణ నియోజకవర్గం గౌరవ ఎమ్మెల్యే, జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ గారు కుటుంబ సమేతంగా శ్రీవారి సేవలో పాల్గొన్నారు. కలియుగ ప్రత్యక్ష దైవం దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని వీఐపీ బ్రేక్ దర్శనం సమయంలో స్వామివారిని ఎమ్మెల్యే వంశీకృష్ణ దంపతులు దర్శించుకున్నారు. అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో పండితులు వేద ఆశీర్వచనం అందించారు. అనంతరం ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి , స్వామివారి తీర్థ ప్రసాదములను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి తిరుమలలో భక్తులకు కల్పించే సేవలు పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు అని అన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ,నాణ్యతతో లడ్డూను, అన్న ప్రసాదాన్ని అందజేస్తూ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్న కూటమి ప్రభుత్వానికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు..

## సీఎం సహాయనిది పేదల ఆరోగ్యానికి ఎంతో భరోసా ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి

**నర్సాపూర్ నియోజవర్గం నవంబర్ 7 (ప్రజాక్షేత్రం)**



నర్సాపూర్ నియోజవర్గంశివంపేట మండలం గంగాయి పల్లి గ్రామానికి చెందిన పీ. మల్లమ్మ గత కొద్దిరోజుల క్రితం అనారోగ్యానికి గురికావడంతో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ముఖ్య మంత్రి సహాయనిదికి దరఖాస్తు చేసుకోగా వారికి మంజూరైన ?55,500/బియాభైఐదువేల ఐదు వందల రూపాయల చెక్కును ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి లబ్ధిదారులకు అందజేశారు... ఈ కార్యక్రమంలో బారాసా సీనియర్ నాయకులు చంద్రా గౌడ్, మన్సూర్, గూడూరు యాథా గౌడ్ , మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్,తాజా మాజీ సర్పంచ్ లు ఏనుగు అశోక్ రెడ్డి, చంద్రకలశ్రీశైళం యాద వ్ , గోవర్ధన్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి, లాయాక్ షేక్ , సిలివేరు వీరేశం,అంజిరెడ్డి , రాకేష్ రెడ్డి , సాత్విక్ గౌడ్ ,సమీర్ తదితరులు పాల్గొన్నారు

## 189 సర్వే నెంబర్లో జరిగిన రిజిస్ట్రేషన్లు,నాలా కన్వర్షన్ వివరాలు కోరుతూ తాసిల్దార్‌కు దరఖాస్తు

- కాంగ్రెస్ జిల్లా నాయకులు గౌరీ రెడ్డి శ్రీధర్ రెడ్డి.




**కొండాపూర్ ప్రజాక్షేత్రం నవంబర్ 7**

సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం మండల పరిధిలోని మనసానిపల్లి గ్రామ సర్వేనెంబర్ 189లో 48 ఎకరాల 12 గుంటలకు సంబంధించిన తేదీ 09-11-2024 వరకు జరిగిన రిజిస్ట్రేషన్లు,నాలా కన్వర్షన్‌ల పూర్తి వివరాలు కోరుతూ గురువారం కొండాపూర్ తాసిల్దార్‌కు తన కార్యాలయంలో దరఖాస్తు ఇవ్వడం జరిగింది.

# కాసాల గ్రామంలో ప్రారంభమైన సమగ్ర కుటుంబ సర్వే

- కుల గణన సర్వేకు ప్రజలు సహకరించాలి
- సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేస్తున్న ప్రభుత్వ అధికారులు

**సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం నవంబర్ 7 (ప్రజాక్షేత్రం)**

తెలంగాణలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమాచార సేకరణకు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేస్తున్నామని కాసాల గ్రామ కార్యదర్శి నవీన్ రెడ్డి తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెల నవంబర్ 6 నుంచి 30 వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈనెల 8 వరకు మూడు రోజులపాటు ఇండ్ల జాబితా నమోదు కార్యక్రమం చేపట్టనున్నారు. కాసాల గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామం (ఆవాసం) పేర్లను కోడ్ రూపంలో సేకరిస్తామన్నారు. వార్డు నంబర్, ఇంటి నంబర్, వీధి





పేరు కూడా హౌస్ లిస్టింగ్‌లో నమోదు చేసి ప్రతి ఇంటికి స్టిక్కర్ అతికిస్తున్నామన్నారు. ఈ నెల 9 నుంచి ప్రభుత్వం ముద్రించిన ఫార్మాట్‌లో కుటుంబ వివరాలను ఎన్యూమరేటర్లు సేకరించి నమోదు చేస్తామన్నారు. అందులో 56 ప్రధాన ప్రశ్నలు, 19 అనుబంధ ప్రశ్నలు కలిపి మొత్తం 75 ప్రశ్నలకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. పార్ట్-1, పార్ట్-2 కింద 8 పేజీల్లో ఆయా వివరాలను ఎన్యూమరేటర్లు నమోదు చేస్తామన్నారు. కాగా, ప్రతి ఒక్క కుటుంబ యజమాని ఎన్యుమరేటర్‌కు సరైన సమాధానం ఇవ్వాల్సి ఉంటుంది. కుటుంబ యజమాని ఎవరు ఆ ఇంట్లో ఉండే మొత్తం కుటుంబాలు ఎన్ని అనే సమాచారం తెలియజేయాలని ఈసర్వేలో కిరాయిదారులు వారు ప్రస్తుతం ఉన్న ఇంట్లో కానీ, వారి స్వగ్రామంలో కానీ సర్వే చేయించుకోవచ్చు అని తెలిపారు. ఉపాధి కొరకు వేరే ప్రాంతాల్లో ఉంటే నమ్మకస్థులు లేదా బంధువుల ద్వారా కుటుంబ వివరాలు ఎన్యుమరేటర్‌కు తెలపాల్సి ఉంటుంది. అన్నారు. ఎన్యుమరేటర్ ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబసభ్యుల పేర్లు, మతం, కులం, వయసు, మాతృభాష, రేషన్ కార్డు, మొబైల్ నంబర్, ఆదాయం, ఇల్లు, భూములు, రిజర్వేషన్ ప్రయోజనాలు, విద్య, ఉద్యోగం, వృత్తి, వలసలు, ఐదేళ్ల నుంచి తీసుకున్న బ్యాంకు లోన్ల గురించి పూర్తి సమాచారం చేస్తున్నామన్నారు. ఎక్కడ నుంచి లోన్లు పొందారు. ఏదైనా వ్యవసాయ అనుబంధ కార్యకలాపాల్లో పాల్గొంటే ఆ వివరాలు సైతం ఎన్యుమ రేటర్ ద్వారా సేకరించనున్నారు. ఈ కార్యక్రమంలో కాసాల పంచాయతీ సెక్రటరీ నవీన్ రెడ్డి ప్రైమరీ స్కూల్ టీచర్స్ అంగన్వాడి టీచర్స్ సువర్ణ లక్ష్మీనరసింహ భాగ్యమ్మ గ్రామ పంచాయతీ సిబ్బంది దుర్గేష తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థుల మృతి పట్ల ఆందోళన వ్యక్తం చేసిన ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు

**విజయనగరం ,నవంబర్ 7(ప్రజాక్షేత్రం):**

పార్వతీపురం మన్యం జిల్లాలో గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల విద్యార్థుల మృతిపట్ల రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు ఆందోళన వ్యక్తం చేసారు. విద్యార్థుల మృతికి గల కారణాలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని మన్యం జిల్లా కలెక్టర్ ను కోరారు. మన్యం జిల్లా లో జియ్యమ్మవలస మండలం రావాడ రామభద్రపురు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల విద్యార్థితో పాటు,కురుపాం గిరిజన సంక్షేమ పాఠశాల విద్యార్థి అనారోగ్యంతో మృతి చెందిన సమాచారం తెలుసుకున్న ఎస్టీ కమిషన్ చైర్మన్ ఆశ్రమ పాఠశాల నిర్వహణ, నెలకొన్న పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేసారు. ఒక్కరోజు వ్యవధిలోనే ఇద్దరు విద్యార్థులు మృతి చెందిన పరిస్థితులపై అధికారులు దృష్టి సారించాలన్నారు. ఆశ్రమ పాఠశాలల్లో పరిశుభ్రమైన తాగునీరు,మౌలిక సదుపాయాలతో పాటు దోమ తెరలు ఏర్పాటు చేయాలని కోరారు. ప్రస్తుతం నెలకొన పరిస్థితుల నేపథ్యంలో గిరిజన సంక్షేమ పాఠశాల లు,వసతి గృహాలలో ఎటువంటి చర్యలు చేపట్టారో సమగ్ర నివేదికలను అందజేయాలని పార్వతీపురం మన్యం జిల్లాతో




పాటు విజయనగరం,అల్లూరి సీతారామరాజు ,శ్రీకాకుళం జిల్లాల కలెక్టర్లకు ఆదేశించారు. ఆయా జిల్లా లలో గిరిజన ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల నిర్వహణ,విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులపై కలెక్టర్లు దృష్టి సారించాలని,రోజువారీ పర్యవేక్షణ జరపాలని కోరారు.

## కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

- రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలి.
- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

**కొండాపూర్: ప్రజాక్షేత్రం నవంబర్ 7**

మండలంలోని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి గురువారం మల్కాపూర్ సొసైటీ కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేశారు. రైతులకు





ఎలాంటి ఇబ్బంది కలగకుండా వరి ధాన్యం ఆరబోసుకోవడానికి స్థలము, సంచుల కొరత లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. రైతులు వరి ధాన్యం ఆరబోసుకోవడానికి స్థలము, పాలిథిన్ సంచులు సమకూర్చాలని తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవించారు. తోగర్‌పల్లి గ్రామంలో సామాజిక,ఆర్థిక, విద్య, ఉపాధి,రాజకీయ కుల సర్వే ను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిఒ, అగ్రికల్చర్ ఏవో గణేష్, తాసిల్దార్ అనిత, ఎంపీడీవో శ్రీనివాస్, ఏఈవో వయోలా, ఏఎంసీ చైర్మన్ కుమార్, సొసైటీ చైర్మన్ పవన్ కుమార్, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

## ములకలపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే జారె

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజా క్షేత్రం న్యూస్ : నవంబర్ 07**

ములకలపల్లి మండలంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గారు విస్తృతంగా పర్యటించారు 10 కోట్ల 05 లక్షల అంచనా వ్యయంతో నిర్మాణంలో ఉన్న ముత్యాలంపాడు, తాళ్లపాయి బ్రిడ్జిలను పరిశీలించి వర్షాలు తగ్గుముఖం పట్టి వరద తాకిడి లేనందున త్వరితగతిన పనులు ప్రారంభించి పూర్తి చేయాలని గుత్తేదారు లను ఆదేశించారు. అనంతరం మండల కేంద్రంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి అన్నారం, సీతారాంపురం, గుర్రాల





కుంట గ్రామాలను అనుసంధానం చేస్తూ నూతనంగా మూడు బ్రిడ్జిలు వీకే రామవరానికి ఒక బ్రిడ్జి మంజూరు అయ్యాయని 6 కోట్ల 90 లక్షల రూపాయల అంచనా వ్యయంతో ఈ బ్రిడ్జిలు నిర్మాణం చేపట్టబోతున్నామని అలాగే కుమ్మరి చాపరాలపల్లి మధ్య బ్రిడ్జి నిర్మాణం కూడా త్వరలోనే చేపడుతామని తెలిపారు ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారు లు తదితరులు పాల్గొన్నారు...

## పీవీ సింధు సెంటర్ ఆఫ్ బ్యాడ్మింటన్ ఎక్సలెన్స్ కోసం పెదగదిలిలో భూమి కేటాయించిన ఏపీ ప్రభుత్వం..

- అకాడమీ నిర్మాణానికి భూమిపూజ చేసిన పీవీ సింధు



**ఆరిలోవ, నవంబర్ 7(ప్రజాక్షేత్రం):**

పెదగదిలి తోగగరువులో మూడు ఎకరాల భూమిని ఏపీ ప్రభుత్వం ఉచితంగా కేటాయించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా పీవీ సింధు మీడియా తో మాట్లాడుతూ స్పోర్ట్స్ అకాడమీ ద్వారా గ్రామీణ ప్రాంత బాలికలు ఒలంపిక్స్ స్థాయికి ఎదిగేలా శిక్షణ అందిస్తామని అన్నారు. బాలికలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. అకాడమీ ఏర్పాటుకు సహకరించిన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఏడాదిలో అకాడమీని అందుబాటులోనికి తెస్తామని పేర్కొన్నారు.

## పంజాబ్ నేషనల్ బ్యాంక్ అసోసియేషన్ యూనియన్ సహకారంతో కొండాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు 165 స్పోర్ట్స్ యూనిఫామ్ పంపిణీ.

- కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్ ఆధ్వర్యంలో పంపిణీ.




**కొండాపూర్ ప్రజాక్షేత్రం నవంబర్ 7**

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థి కొండాపూర్ మండలకాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్ విద్యార్థులకు సకల వసతులతో కూడిన విద్యను అందిస్తే వారి భవిష్యత్‌కు ఎంతో ఉపయోగపడుతుందని,ప్రభుత్వ పాఠశాలలను సంరక్షించుకోవాలనే ఆలోచనతో పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఆఫీసర్ అసోసియేషన్ యూనియన్ సహకారంతో 165 మంది విద్యార్థులకు తమిళనాడు రాష్ట్రంలో ప్రత్యేకంగా తయారు చేయించి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తాము విద్యాభ్యాసం చేసిన పాఠశాలకు,విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్ అందియడం తమకెంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. భవిష్యత్తులో వారి సేవలు గణనీయంగా మెరుగుపరచుకున్న దిశగా ప్రయాణిస్తానన్నారు. బ్యాంకు మేనేజర్ శివ మోహన్, వెంకన్న,మంజునాథ్, సంతోష్ రెడ్డి, సాంబశివరావు,నరేష్ గౌడ్కొండాపూర్ మాజీ ఎంపీటీసీ నరసింహారెడ్డి, సొసైటీ చైర్మన్ నరసింహ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మాణిక్య రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
శుక్రవారం 08 నవంబర్ 2024

# కార్యకర్తలే టీడీపీ బలం

## - పెబ్బిలి రవి కుమార్



**విశాఖపట్నం, నవంబర్ 7(ప్రజాక్షేత్రం):**

కార్య కర్తలే టీడీపీ బలం అని బీసీ సమైక్య సంఘం అధ్యక్షుడు, అఖిల గాండ్ల తెలుకుల ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ పెబ్బిలి రవి కుమార్ అన్నారు. గాజువాక నియోజక వర్గం పరిధి 87 వ వార్డు వద్ద పూడి బీసీ కాలనీ తో పాటు నగరంలో పలు వార్డుల్లో గురువారం జరిగిన టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం కి విశేష స్పందన వచ్చింది. ఈ కార్యక్రమంలో మొత్తం 600 మంది వరకు కార్యకర్తలు టీడీపీ సభ్యత్వం తీసుకున్నారు. పెబ్బిలీ రవికుమార్ ఆద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస రావు తదితరులు విచ్చేసారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్య కర్తలు రూ. వంద సభ్యత్వ నమోదు రుసుం చెల్లించడం ద్వారా రూ. ఐదు లక్షల మేరకు ప్రమాద బీమా సదుపాయం పొందవచ్చు అని గుర్తు చేశారు. కార్యకర్తలు అందరూ టీడీపీ సభ్యత్వ నమోదు ద్వారా లభించే ప్రయోజనాలు ఇతరులకు వివరించాలి అని కోరారు. గాజువాక సహా, విశాఖలోని అన్ని ప్రాంతాల్లో జరిగే టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయ వంతం చేయాలి అని పిలుపు ఇచ్చారు. గత సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ కూటమి అధికారంలోకి రావడానికి కార్యకర్తలు చేసిన కృషి కారణం అని కొనియాడారు. కార్యకర్తలకు టీడీపీ అధిష్ఠాన వర్గం అండగా నిలుస్తుంది అని గుర్తు చేశారు. అనంతరం ఆయన సభ్యత్వ యాప్ గురించి కూడా సోదాహరణంగా కార్యకర్తలకు వివరించారు. ఈ సభ్యత్వ కార్యక్రమం విజయవంతం చేసిన వారికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకుడు, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్సీ దువ్వరపు రామారావు, కార్పొరేటర్ బోండా జగన్, టీడీపీ నేతలు, కార్యకర్తలు,బిసి నేతలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్థినులను అభినందించిన ఎమ్మెల్యే జారె





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం ప్రజాక్షేత్రం :నవంబర్ 7**

ములకలపల్లి మండల కేంద్రంలోని టీజిఎస్డబ్ల్యుఆర్ఎస్ ఉన్నత పాఠశాల విద్యార్థిని గొడ్ల మైత్రీ మూడు రోజుల క్రితం మహబూబ్ నగర్ జిల్లా రాచాల మండలం అడక్కల్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన అండర్ 17 విభాగం కబడ్డీలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎంపికై ఈనెల 16 నుంచి 20వ తారీకు వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రం నరసింహపూర్ జిల్లా గాంధార్వాల పట్టణంలో జరిగే జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనబోతున్నందున అలాగే అదే పాఠశాలలో అండర్ 19 విభాగంలో ఎన్ భావన, అండర్ 14 విభాగంలో గొడ్ల అంజు శ్రీ రాష్ట్రస్థాయికి ఎంపిక కాబడటం పట్ల ఈరోజు వారిని స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గారు అభినందించి సన్మానించారు. పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచటానికి తగిన తర్ఫీదు ఇచ్చిన పీఈటి సుజాత గారిని పీడీ సారిక గారిని విద్యార్థులను ప్రోత్సహించిన ప్రిన్సిపాల్ సుజాత గారిని అభినందించారు అనంతరం పాఠశాల విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరేపల్లి బాబురావు గౌడ్ గారి దశదినకర్మలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తాటి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట ప్రజాక్షేత్రం : నవంబర్ 7**

అశ్వారావుపేట మండలం కేంద్రంలో గీత కార్మిక సహకార సంఘం అధ్యక్షులు ఆరేపల్లి బాబురావు గారు ఇటీవల ప్రమాదవశాత్తు మరణించగా వారి దశదినకర్మలో పాల్గొని చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపిన అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు గారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి అంకిత మల్లికార్జున రావు గారు, సూరిబాబు గౌడ్ గారు,మోటూరి మోహన్ గారు, ఆరెపల్లి గోవింద్ గారు తదితరులు పాల్గొన్నారు...

## ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు నిరాశ మిగిలింది

**నిజామాబాద్ నవంబర్:7(ప్రజాక్షేత్రం):**



నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో ఐద్వా ఆధ్వర్యంలో సర్వే గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి సుజాత మాట్లాడుతు ఫస్ట్ ఫ్లోర్ డెలివరీ వార్డులో స్టూళ్లు రేకులు లేవు సెకండ్ ఫ్లోర్ లో బెడ్స్ విరిగిపోయి ఉన్నాయి జనరల్ వార్డులో బాత్రూంలో వాటర్ రావట్లేదు బెడ్స్ విరిగిపోయి ఉన్నాయి థర్డ్ ఫ్లోర్ లో బెడ్స్ తక్కువగా ఉన్నాయి ఫ్లోర్ పగిలిపోయి ఉంది.ప్రభుత్వాసుపత్రిలో 1 7 వరకు ఏ ఫ్లోర్ లో కూడా స్టూళ్లు ర్యకులు లేవు లిఫ్ట్ లు నాలుగు ఉన్నప్పటికీ రెండు లిఫ్టులే పనిచేస్తున్న అవి డే లో రెండు నైట్ ఒకటే పని చేస్తుందని రోగులు చెబుతున్నారు ప్రతి వార్డ్ లో కూడా సింకులు ఏర్పాటు చేయడం జరిగింది.అందులో వాటర్ సప్లై లేదు క్యాజువల్ గా వచ్చి చూపెట్టుకొని వెళ్లే పేషెంట్స్ కి స్కానింగ్ తీయాల్సి వస్తే డాక్టర్ ఏమో స్కానింగ్ తీసి అంతవరకు మెడిసిన్ రాయను అని డాక్టర్ చెప్తున్నారు. స్కానింగ్ సెంటర్ లో ఉన్న సిబ్బంది ఏమో రెండు రోజుల తర్వాత మూడు రోజుల తర్వాత రా ఇప్పుడు మేము తీయమని వెనక్కి పంపిస్తున్న పరిస్థితి అలాగే జనరల్ గా సీజనల్ వ్యాధులు వస్తున్నావారికి మెడిసిన్ రాసిస్తున్నారు కానీ అక్కడ మాత్రం మెడిసిన్ పరిమితంగానే ఉంది ఇంకా చాలా మటుకు బయట తీసుకోమని చెప్తున్నారు మెడిసిన్ మరి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే మెడిసిన్ అంతా ఎక్కడికి వెళ్తుందో చెప్పాల్సిన అవసరం ఉంది.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యపై ఆసుపత్రి డిఎంహెచ్ఓ ప్రత్యేక దృష్టి పెట్టాలని లేదంటే ఐద్వా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ఆఫీస్ బేరార్స్ కటారి లావణ్య చౌదర్పల్లి వనజ నగర నాయకురాలు శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీకి పూర్వ వైభవం తీసుకువస్తాం జిల్లా నాయకులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం: నవంబర్ 7**

అయ్యన్నపాలెం గ్రామంలో బుధవారం జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు సత్యనారాయణ ఆధ్వర్యంలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. టీడీపీకి ఉన్న ప్రాధాన్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం పార్టీ సభ్యత్వాలను నమోదు చేశారు. టీడీపీకి పూర్వ వైభవం తీసుకువచ్చేలా కార్యకర్తలు పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే జారే



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం ప్రజాక్షేత్రం : నవంబర్ 7**

అశ్వారావుపేట మండలంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ విస్తృతంగా పర్యటించి రూ.కోటి 30 లక్షల 80 వేల నిధులతో అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఊట్లపల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి తేమ శాతం తదితర విషయాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు పారదర్శకంగా జరగాలని సూచించారు. ప్రభుత్వం సన్న రకం వరి ధాన్యానికి రూ.500 బోనస్ అందిస్తుందని చెప్పారు.

## ఆరోగ్యం పట్ల అలసత్వం వాహించ్చోద్దు: ఎమ్మెల్యే బిఎంఆర్

- ఆరోగ్యమే మహాభాగ్యం
- వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి. ఎమ్మెల్యే




**పెద్దేముల్ నవంబర్ 7(ప్రజాక్షేత్రం):**

ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల అలసత్వం వాహించకుండా, ఆరోగ్యం పరంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. గురువారం పెద్దేముల్ మండల పరిధి లోనీ బుద్ధారం గ్రామంలో ఎల్ఎన్ఆర్ యువ సేన ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానీకి ముఖ్య అతిథిగా హాజరై, రిబ్బన్ కటింగ్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు ఉచిత వైద్య శిబిరాల ను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు ఆయన సూచించారు. ఆరోగ్యం బాగుంటేనే ఏదైనా సాధించగలుగుతాము. ఆరోగ్యమే మహాభాగ్యం, కాబట్టి ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాల ని సూచించారు. ఈ సందర్భంగా పేద ప్రజల కోసం ప్రతి గ్రామ గ్రామాన ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పేదలకు మెరుగైన సేవలు అందిస్తున్నందుకు ఎల్ఎన్ఆర్ యువసేన టీంను అభినందించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి ధారా సింగ్, టి పి సి సి రాష్ట్ర మైనారిటీ కన్వీనర్ రియాజ్, లోంక నర్సింలు, మాజీ సర్పంచ్ వెంకటయ్య, సీనియర్ నాయకులు ఉత్తం చంద్, తట్టేపల్లి సొసైటీ డైరెక్టర్ ఉప్పరి మల్లేశం, మాజీ ఎంపిటిసి శంకర్ నాయక్, యువజన యూత్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్, రామకృష్ణ, ప్రవీణ్, డివై నరసింహులు, శ్రీనివాస్ రెడ్డి, యువకులు గోపాల్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## గుండాలపాడులో సంస్మరణ సభ



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం ప్రజాక్షేత్రం: నవంబర్ 7**

పాత గుండాలపాడు పంచాయితీ పగడల్ల గ్రామంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా మండల కమిటీ ఆధ్వర్యంలో వీరస్వామి సంస్కరణ సభ నిర్వహించారు. ఈ సభ పార్టీ మండల కమిటీ సభ్యులు కారం వెంకటేష్ అధ్యక్షత నిర్వహించగా ఈ అమరవీరుల సంస్మరణ సభలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నూపా భాస్కర్, జిల్లా కమిటీ సభ్యులు కల్లూరి కిషోర్, నిమ్మల రాంబాబు పాల్గొన్నారు.

## ఆలూర్ ఉన్నత పాఠశాలలో ఉచిత దంత వైద్య శిబిరం ఏర్పాటు




**ఆర్మూర్ నవంబర్:07(ప్రజాక్షేత్రం):**

నిజమాబాద్ జిల్లా ఆలూర్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డాక్టర్ శ్రీను నాయక్ డెంటల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.దంత వైద్య శిబిరాన్ని పాఠశాల ఇన్చార్జ్ ప్రధాన ఉపాధ్యాయులు రాజేష్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మహమ్మద్ హస్పక్ అహ్మద్,సుబ్బారెడ్డి,గణేష్, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## యువత డ్రగ్స్ గంజాయికు బానిస కావొద్దు

- గంజాయితో యువత చిత్తుకావద్దు.
- కొండాపూర్ సిఐ చంద్రయ్య.

**కొండాపూర్ ప్రజాక్షేత్రం నవంబర్ 7**



యువత సరదాల కొసం వెళ్లి డ్రగ్స్, గంజాయి అలవాటు చేసుకుంటే భవిష్యత్తు నాశనం అవుతుంది అని కొండాపూర్ సిఐ చంద్రయ్య అన్నారు డ్రగ్స్ వాడటం చట్టరీత్యా నేరం అని డ్రగ్స్, మద్యపానం అలవాటు వలన అనారోగ్యలు, కుటుంబాలు ఇబ్బందులో పడుతాయి అని తెలిపారు. డ్రగ్స్, గంజాయి వాడే యువతకు పోలీస్ శాఖ వలన కౌన్సిలింగ్ ఇస్తాము అని అన్నారు. మహనీయులు జీవిత చరిత్రలు చదవడం వలన యువత మంచి మార్గంలో లో నడిచే అవకాశం ఉంటుంది అని కోరారు.యువత చెడుదారిన పడ కుండా ఉపయోగపడుతుంది అని అలాగే చదువుకునే యువత డ్రగ్స్, మద్యం వాడకం వలన మంచి భవిష్యత్తులు నాశనం చేసుకుంటున్నారు. అని ఆలోచన విధానాన్ని మార్చుకొని కష్ట పడి చదు వుకోవాలి అని అన్నా రు. అలాగే డ్రగ్స్, గంజాయి వాడినట్లయితే కఠిన చట్ట పరమైన చర్యలు ఉంటాయని అన్నారు.

## పకడ్బందీగా సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం ప్రజాక్షేత్రం :నవంబర్ 7**

సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారి మండల అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక సర్వే బృందంతో కలిసి ఇంటింటి స్టిక్కరింగ్ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. సర్వేలో తప్పులు దొర్లకుండా ఎన్యుమరేటర్లు జాగ్రత్తగా వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. ప్రతి ఇంటిని సర్వే చేయాలన్నారు. ఇంటి నంబర్లు లేకపోయినా సర్వే చేయటం జరుగుతుందన్నారు.

# ఉత్తరాంధ్ర ప్రజా సంస్థ సారథ్యంలో స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోస్ట్ కార్డు ఉద్యమం...

- ఈ నెల 10న ఆర్కేబీచ్‌లో ప్రారంభం

**విశాఖపట్నం, నవంబర్ 7(ప్రజాక్షేత్రం):**

స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉత్తరాంధ్ర ప్రజా సంస్థ నేతృత్వంలో జరిగే 10 లక్షల పోస్ట్ కార్డుల ఉద్యమానికి ప్రజా సంఘాల నాయకులు సంఘీభావం ప్రకటించారు. ఈ మేరకు గురువారం నగరంలోని పౌర గ్రంథాలయంలో వివిధ సంఘాల నేతలతో జరిగిన సమావేశంలో పోస్ట్ కార్డుల ఉద్యమానికి సంబంధించి చర్చించారు. ఈ సందర్భంగా సంస్థ కన్వీనర్ వీవీ రమణమూర్తి మీడియాతో మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని పది లక్షల పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టామని తెలిపారు. ప్రపంచంలోనే ఒక సమస్యపై ప్రధానికి 10 లక్షల పోస్ట్ కార్డులు పంపడం రికార్డుగా చరిత్రలో మిగులుతుందన్నారు. ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ వాడవాడలా తిరిగి ఆయా ఇళ్ల వద్దకు వెళ్లి చైతన్యపరిచి పోస్ట్ కార్డులు ప్రధానికి పంపేలా చూడాలని కోరారు. మొదట విడతగా రెండున్నర లక్షల పోస్ట్ కార్డులను సిద్ధం చేశామని, ఒక ఉద్యమంలా ప్రధాన పోస్ట్ ఆఫీస్ కి ర్యాలీగా వెళ్లి పోస్ట్ కార్డులను పోస్ట్ చేయనున్నట్టు కార్యాచరణ రూపొందించామన్నారు. 'రెస్పెక్టెడ్ ప్రైమ్ మినిస్టర్, ప్లీజ్ విత్ డ్రా విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటైజేషన్' అని ఆంగ్లంలో రాసి పోస్ట్ చేయాలని ప్రజలకు రమణమూర్తి విజ్ఞప్తి చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ రక్షణ కోసం పోస్ట్ కార్డులు పంపించి ప్రధానమంత్రికి నిరసన వ్యక్తం చేసి ప్రైవేటీకరణ ఆపడమే సంస్థ ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేశారు.1300 రోజులు దాటిన కూడా కేంద్రానికి చీమకుట్టినట్టు లేదని మండి పడ్డారు. దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థ విశాఖ స్టీల్ ప్లాంటును కాపాడుకోవాలన్నారు. ఎంతోకాలంగా నిర్వాసితుల సమస్య ఉందని, అది పరిష్కరించకుండానే ఉన్న ఉద్యోగాలు తీసేసి ప్రైవేటీకరణ చేయాలని కేంద్రం చూస్తుందన్నారు. కావాలని నష్టాల ఊబిలోకి స్టీల్ ప్లాంట్ ని నెడుతున్నారని, ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేటుపరం కానివ్వమని స్పష్టం చేశారు. ఉద్యమానికి ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ప్రజా, కార్మిక, మహిళ, పౌర, దళిత, విద్యార్థి సంఘాల నాయకులు, కార్యకర్తలు ముందుకు రావడం గర్వించదగ్గ విషయం అన్నారు. ఈ నెల 10న ఆర్ కే బీచ్ రోడ్డులోని కాళీమాత ఆలయం ఎదురుగా ఉదయం 6 గంటలకు పోస్ట్ కార్డుల ఉద్యమం ప్రారంభిస్తామని రమణమూర్తి ప్రకటించారు. ఆయా ప్రాంతాల్లోని కాలేజీల్లో విద్యాసంస్థల్లోని విద్యార్థులను కూడా ఈ ఉద్యమంలో పాల్గొనేలా చేయాలన్నారు. ఇంట్లో ఎంతమంది కుటుంబ సభ్యులు ఉంటారో, వారందరి చేత పోస్ట్ కార్డులు వేసేలా చూడాలన్నారు. పోస్ట్ కార్డులు కావలసినవారు 9490690458, 8790012918 నెంబర్లకి కాల్ చేయాలని సూచించారు.



సమావేశంలో ఐఎఫ్టియు నాయకులు కే వెంకటేశ్వర్లు, మహిళా సంఘం నేత లలిత, దళిత నాయకులు వేమన, కాంగ్రెస్ నాయకులు సోడదాసు సుధాకర్, భీమ్ సేన్ వార్ వసంత రాజేంద్రప్రసాద్ కోడి కత్తి కేసు న్యాయవాది సలీమ్, భారత నాస్తిక సమాజం శ్రీరామ్మూర్తి, విదసం నాయకులు భూసి వెంకటరావు, సంఘాల నాయకులు వై నూకరాజు, సూర్య ప్రకాష్, రాం ప్రభు, వై కొండయ్య, కే చిన్నారావు, పురిటి అప్పలరాజు, బి గీత, కొణతాల మోహన్ కృష్ణ, ఏపీ విద్యా పరిరక్షణ కిషోర్, వెంకటలక్ష్మి, డెంకాడ ఆనంద్, సవరాల గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## విస్తృతంగా తెదేపా సభ్యత్వ నమోదు



**గాజువాక, నవంబర్ 7(ప్రజాక్షేత్రం):-**

సభ్యత్వ నమోదు ద్వారా కలిగే ప్రయోజనాన్ని ప్రతిఒక్కరికీ వివరించాలని,దీనిని ప్రతి కార్యకర్త బాధ్యతగా తీసుకోవాలని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు.గాజువాక బీసీ రోడ్డు,కాకతీయ కూడలిలో 65 వ వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు అధ్యక్షతన తెదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.తొలుత మహానేత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం జరిగిన సమావేశంలో పల్లా మాట్లాడుతూ ప్రతి కార్యకర్తకు అండగా నిలవాలన్నదే పార్టీ ఉద్దేశ్యం అని అన్నారు.కార్యకర్తల సమిష్టి కృషి వలనే ఇటీవల జరిగిన ఎన్నికల్లో తెదేపాకు అఖండ మెజారిటీని అందించారని గుర్తు చేశారు.వాడవాడలా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృత%శీ% చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు.అనంతరం అక్కడికి వచ్చిన వారికి సభ్యత్వం ఇచ్చి యాప్ ను ఆవిష్కరించారు.కార్యక్రమంలో నియోజ కవర్గ ఇంచార్జ్ ప్రసాదుల శ్రీనివాసరావు,వార్డు అధ్యక్షులు రట్టి వాసు,కాకి స్వరూపారాణి, కృష్ణ, వేంకటేశ్వర రావు,మంగ, దేముడు, సుజాత, జయమ్మ, నాగేశ్వర రావు, కామేశ్వరరావు,ఎల్వి రమణ, చిన్న, గురుమూర్తి,రాజు,ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## ప్రమాదవశతత్తూ సుమిత్ర కాటన్ మిల్లులో పత్తి దగ్ధం

- లక్షల్లో ఆస్తి నష్టం
- ఫైర్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు.







**పెద్దేముల్ నవంబర్ 07(ప్రజాక్షేత్రం):**

ప్రమాదవశత్తూ మారేపల్లి సుమిత్ర కాటన్ మిల్లులో పత్తి దగ్ధమైంది. గురువారం సాయంత్రం మండల పరిధిలోని మారేపల్లి గ్రామ శివారులో గల సుమిత్ర కాటన్ మిల్లులో ప్రమాదవశత్తూ మిల్లులో స్టోర్ చేసిన పత్తి కాలిపోయినట్లు మిల్లు యజమాని ఓ ప్రకటనలో తెలియజేశారు. కాలిన పత్తి విలువ లక్షల్లో నష్టపోయినట్లు వారు వెల్లడించారు. మంటల తీవ్రత ఎక్కువ కావడంతో ఫైర్ సిబ్బందికి సమాచారం అందించగా, వెంటనే ఫైర్ సిబ్బంది వారు ఘటన స్థలానికి చేరుకొని మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. దీంతో మంటలు అదుపులోకి వచ్చినట్లు వారు పేర్కొన్నారు.

## ఘనంగా శ్రీ లక్ష్మీనృసింహాస్వామి బ్రహ్మోత్సవాలు

- కొండకు చేరిన శ్రీ లక్ష్మీనృసింహాస్వామి ఉత్సవ విగ్రహాలు



**భీంగల్ నవంబర్:07(ప్రజాక్షేత్రం):**

నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలోని శ్రీ లింబాద్రి లక్ష్మీనృసింహా స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉత్సవ ఆరంభము సందర్భంగా గ్రామ దేవతకు సారె సమర్పణ అనంతరం భీంగల్ పట్టణంలోని అంగడి బజార్ లోని గ్రామాలయం నుండి బంగారు ఆభరణాలు ధరించిన స్వామివారి ఉత్సవమూర్తులను బోయలు పల్లకి మోస్తూ ఉండగా గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగింపుగా స్వామివారి ముందట సుమాంగళి స్త్రీల మంగళ హారతులతో,బోనాలతో, మంగళ వాయిద్యాలతో అట్టహాసంగా కళ్యాణ ఉత్సవానికి స్వామివారు కదులుతూ ఉండగా భక్తుల జయ జయ ధ్వానాల మధ్య లింబాద్రి లక్ష్మీనృసింహాస్వామి గోవిందా ... గోవిందా అన్న నామస్మరణతో స్వామివారు కొండపైకి చేరుకున్నారు.కొండకు చేరుకునే భక్తులకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై జి.మహేష్ బందోబస్తు నిర్వహించారు.



## సమగ్ర ఇంటింటి సర్వే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పరుసుతుంది

- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ జిల్లా, నవంబర్, 7. (ప్రజాక్షేత్రం)**



ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు సమగ్ర ఇంటింటి సర్వే ఎంతగానో దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. గురువారం తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే ప్రక్రియ ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువ చ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో సర్వే నిమిత్తం అధికారులు సందర్శించి నప్పుడు తమ పూర్తి సమాచా రాన్ని అందించి అధికారులకు సహకరించాలని కలెక్టర్ సూచిం చారు. ఇంటి యజమాని ఇచ్చిన వివరాలను మాత్రమే ప్రొ ఫార్మాలో పొందుపరచాలని ఆయన సూచించారు. ఎలాంటి తప్పులు లేకుండా ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకొని ఇచ్చిన ఫారాల్లో సమాచారాన్ని క్రోడీకరించాలని ఆయన సూచిం చారు. సొంత నిర్ణయాలు తీసుకోకుండా ప్రభుత్వ గైడ్ లైన్స్ ప్రకారం సర్వే నిర్వహించాలని, ఎక్కడైనా పొరపాట్లు జరిగితే మళ్లీ (రీ స్టిక్కర్స్, రీ సర్వే ) మొదటి నుండి సర్వే నిర్వహించాలని అన్నారు. గ్రామాల్లోని ప్రజలు పొలాలకు ఉదయం వెళతారు గనుక ఇంట్లో ఉన్న సమయంలో తొందరగా వెళ్ళి సర్వే నిర్వ హించాలని, సెల్ఫ్, డిక్లరేషన్ భాష, కోడ్ లను జాగ్రత్తగా నమోదు చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ మామిండ్ల జ్యోతి కృష్ణ, వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, కౌన్సిలర్ పల్లెర్ల రవీందర్ గుప్త, మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి, తూప్రాన్ తాసిల్దార్ విజయలక్ష్మి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డబ్బుల కోసం 'అమ్మ' కిడ్నాప్..



- కూలీల కాంట్రాక్టు విషయంలో వివాదం
- మహారాష్ట్ర వెళ్లిన వేములవాడ పోలీసులు

**వేములవాడ నవంబర్ 07 (ప్రజాక్షేత్రం):**

కొడుకుకు సంబంధించి వృత్తి పరమైన వ్యవహారంలో జరిగిన వివాదం మానవత్వం మరిచేలా చేసింది. కొడుకు ఇచ్చే డబ్బుల విషయంలో అమ్మను కిడ్నాప్ చేసిన సంఘటన వేములవాడలో చోటు చేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళితే వేములవాడ అర్బన్ మండలం కొడుముంజ గ్రామానికి చెందిన పల్లపు శ్రీను అనే వ్యక్తి బండ పని మేస్త్రీగా పనిచేస్తున్నాడు. మహారాష్ట్రకు చెందిన లాలు దేవకర్ అండ్ టీం కర్ణాటకలో చెరుకు తోటలను కోసె పనులను కాంట్రాక్టు తీసుకున్నారు. ఇందుకోసం కూలీలు అవసరం ఉండగా కొడుముంజకు చెందిన పల్లపు శ్రీను, అతని సోదరుడిని సంప్రదించారు. ప్రస్తుతం శ్రీను, అతని సోదరుడు ఛత్తీస్ ఘడ్ లో కూలీ పనులు చేస్తున్నారు. అయితే లాలు దేవకర్ కు సంబంధించి కర్ణాటకలోని చెరుకు తోట కొట్టడానికి కావాల్సిన కూలీలను పురమాయించేందుకు ఛత్తీస్ ఘడ్‌కు చెందిన కూలీలతో శ్రీను ఒప్పందం కుదిర్చాడు. దీనికి మధ్య వర్తిత్వంగా శ్రీను బాధ్యత తీసుకున్నాడు. ఇందుకోసం లాలు దేవకర్ రూ. 3.80 లక్షలను కూలీలకు చెల్లించాడు. అయితే కూలీలు పనులకు రాకపోవడంతో లాలు దేవకర్ కు, కొడుముంజకు చెందిన శ్రీను, అతని సోదరునికి మధ్య వివాదం చోటుచేసుకుంది. తన డబ్బులు ఇవ్వాలని లాలు దేవకర్ శ్రీను అతని సోదరుడిపై ఒత్తిడి చేశాడు. ఈ విషయంలో పలుమార్లు చర్చలు జరిగాయి. ఈ క్రమంలో గురువారం లాలు దేవకర్, మరికొంత మంది కొడుముంజ ఆర్ అండ్ ఆర్ కాలనీలోని శ్రీను ఇంటికి వచ్చారు. శ్రీను అతని సోదరుడు ఇంటి వద్ద లేకపోవడంతో డబ్బుల కోసం కుటుంబ సభ్యులతో వాగ్వివాదానికి దిగారు. ఇంట్లో ఉన్న శ్రీను తల్లి అయిన పల్లపు భీమా బాయ్ ను బలవంతంగా కారులోకి ఎక్కించి కిడ్నాప్ కు పాల్పడ్డారు. డబ్బులు ఇచ్చి తల్లిని తీసుకెళ్లాలంటూ అక్కడి నుండి వెళ్లిపోయారు. అనారోగ్యంతో ఉన్న భీమా బాయ్ ను ఎత్తుకెళ్లడంతో కుటుంబ సభ్యులు కన్నీళ్లతో వాహనాన్ని అడ్డుకునే ప్రయత్నం చేశారు. అయినా లాలు దేవకర్ అతని అనుచరులు దౌర్జన్యంగా భీమా బాయ్ ను ఎత్తుకెళ్లడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వేములవాడ సిఐ వీర ప్రసాద్ కేసు నమోదు చేసి స్పెషల్ టీంను రంగంలోకి దించారు. పల్లపు భీమా బాయ్ ను ఎత్తుకెళ్లిన వారు మహారాష్ట్ర వెళ్లినట్లు సమాచారం సేకరించి పోలీసులు వారిని పెట్టుకునే పనిలో నిమగ్నమయ్యారు.

## ఆలూర్ మండల కేంద్రంలో సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభం



**ఆర్మూర్ నవంబర్:07(ప్రజాక్షేత్రం):**

నిజామాబాద్ జిల్లా ఆలూర్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సగ్రామ కుటుంబ సర్వే గురువారం నిర్వహించారు.ఈ సర్వేను ఆలూర్ మండల తహసిల్దార్ రమేష్, గ్రామపంచాయతీ సెక్రటరీ రాజలింగం, సర్వేను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలు సర్వేకు వచ్చిన సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## ఉపాధ్యాయుడి నుంచి లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ డీఈవో



**మహబూబ్‌నగర్ నవంబర్ 07 (ప్రజాక్షేత్రం):**

ఓ ఉపాధ్యాయుడి నుంచి లంచం తీసుకుంటూ మహబూబ్‌నగర్ డీఈవో రవీందర్ గురువారం ఏసీబీకి పట్టుబడ్డాడు. వివరాల్లోకి వెళ్తే.. ఉపాధ్యా యుడికి దక్కాల్సిన సీనియారిటీ దక్కకపోవడంతో తనకు న్యాయం చేయాలని పలుమార్లు డీఈఓకు విజ్ఞప్తి చేశాడు. డీఈవో రూ.50,000 లంచం డిమాండ్ చేశాడు. దీంతో సదరు ఉపాధ్యాయుడు ఏసీబీ డీఎస్పీ కృష్ణ గౌడ్‌ను ఆశ్రయించాడు. ఏసీబీ అధికారుల సూచన మేరకు గురువారం ఉదయం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని శ్రీనివాస కాలనీలో ఉన్న డీఈవో ఇంటికి వెళ్లి 50 వేల రూపాయలు ఇస్తుండగా డీఎస్పీ కృష్ణ గౌడ్ బృందం డీఈఓను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం రూ.50 వేలు స్వాధీనం చేసుకొని విచారణ చేపట్టారు.

## మల్లారెడ్డి ఆసుపత్రి ఎదుట రోగి బంధువుల ధర్నా

**హైదరాబాద్ నవంబర్ 07 (ప్రజాక్షేత్రం):**




బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డికి చెందిన ఆసుపత్రి ఎదుట ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగి బంధువులు ధర్నాకు దిగారు. కిడ్నీలో రాళ్ళు ఉన్నాయని ఓ యువతికి మల్లారెడ్డి ఆసుపత్రిలో వైద్యులు సర్జరీ చేశారు. అయితే సదరు యువతికి సర్జరీ సమయంలో తీవ్ర రక్తస్రావం అవడంతో ప్రస్తుతం ప్రాణాలతో పోరాడుతోంది. కాగా జరిగిన విషయాన్ని వెంటిలేటర్ పై చికిత్స అందిస్తున్నట్లు వైద్యులు చెప్పడం పట్ల రోగి బంధువులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్యుల నిర్లక్ష్యాన్ని దాచి, ఆరోగ్యం విషమించిందని చెబుతున్నారంటూ.. తమకు న్యాయం చేయాలని నిరసనకు దిగారు. ఆసుపత్రి వర్గాలు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో.. అక్కడికి చేరుకున్న పోలీసులు రోగి బంధువులకు నచ్చజెప్పారు. కాగా ఈ ఘటనపై విచారణ జరుపుతున్నామని పోలీసు ఉన్నతాధికారులు మీడియాకు తెలియ జేశారు.



ప్రజాక్షేత్రం


శుక్రవారం 08 నవంబర్ 2024

# గుట్కా పాన్ మసాలా ప్రకటన చేస్తావా ఛీఛీ..



సూపర్ స్టార్లు షారూఖ్ ఖాన్, అజయ్ దేవగన్, అక్షయ్ కుమార్‌లతో కలిసి గుట్కా (నమలడం పొగాకు) ప్రచార ప్రకటనలో కనిపించిన తర్వాత తనకు ఎదురైన కఠినమైన పరిస్థితుల గురించి నటి సౌందర్య శర్మ ప్రస్తావించారు. ప్రజల్ని తప్పుదోవ పట్టించే గుట్కా ప్రకటన వివాదానికి దారితీసింది. ప్రజారోగ్యం ప్రమాదంలో పడే పరిస్థితి ని తెచ్చే ఉత్పత్తిని ప్రచారం చేయాలనే ఆమె నిర్ణయంపై ప్రశ్నలను లేవనెత్తింది. అయితే ఒక నటిగా తాను చేసిన పనిని తప్పుగా అర్థం చేసుకోకూడదని సౌందర్య వ్యాఖ్యానించింది. పైగా తాను చేసినదేదీ తప్పు కానే కాదని సమర్థించుకుంది. సౌందర్య ఇండియా టుడే డిజిటల్‌తో మాట్లాడుతూ.. ఇలాంటి ప్రకటనలు ఎలా చేయగలరు? అని ప్రశ్నించారు. అయితే నటిగా నాకు ఎటువంటి పరిమితులు లేవు. మంచి విషయం ఏమిటంటే నేను వైద్య(మెడిసిన్) నేపథ్యం నుండి వచ్చాను కాబట్టి నాకు ఎటువంటి నిషేధాలు లేవు. నేను ఇది చేయను అది చేయను అని అనవచ్చు. కానీ నాకు ఇలాంటి ప్రకటనను చేయడం ఓకే. నటిగా చేస్తున్నాను. కాబట్టి గుట్కా పాన్ మసాలా ప్రకటన చేయడానికి నాకు అభ్యంతరం దేనికి? అవకాశం ఇస్తే దాన్ని చేయాలనే కోరిక ఉన్న వ్యక్తిగా నేను నో చెప్పను. ఒక దంతవైద్యునిగా లేదా వ్యక్తిగా నా అభిప్రాయాలకు.. నటిగా నా అభిప్రాయాలు చాలా భిన్నంగా ఉంటాయి. నేను చేసే ప్రతిదానితో నేను ఏకీభవించకపోవచ్చు. కానీ ఒక నటిగా ఇది నాకు అవసరం. కాబట్టి చేసాను..నేను కొంచెం పిచ్చిదానిని...చేయలేను అనలేను! అని తెలిపింది. ట్రోలర్లను ఉద్దేశించి సౌందర్య ఇలా పేర్కొంది. ప్రజలు నన్ను ట్రోల్ చేసారు.. కానీ నా జీవితం ముగిసిపోయిందని భావించేంతగా కాదు. నేను నిర్మాణాత్మక విమర్శలను తీసుకోగలను కానీ ఈ ప్రకటనను నాకు నేను చేసిన ఎంపిక. ఎందుకు నటీనటులు మాత్రమే బాధ్యత వహించాలి.. మేకర్స్ కి సంబంధం లేదా అని ప్రశ్నించింది. దంతవైద్యుని నేపథ్యం నుండి వచ్చిన నేను ఈ ఉత్పత్తులను ఉపయోగించిన రోగులను చూశాను. నా వృత్తిపరంగా వారికి ఇది సరికాదని సలహా ఇచ్చాను. కానీ నటిగా నేను దానిని అవకాశంగా సంప్రదించాను. అలాగే షారూఖ్ ఖాన్, అజయ్ దేవగన్, అక్షయ్ కుమార్‌లతో స్క్రీన్ స్పేస్ షేర్ చేసుకోవడం చాలా పెద్ద ఆఫర్. ఈ అవకాశం రావడం చాలా పెద్ద విషయం. నేను ప్రకటనలో భాగమై వారితో స్క్రీన్ స్పేస్‌ను షేర్ చేసుకోవడం చాలా ఆనందంగా ఉంది.. అని తెలిపింది. కెరీర్ మ్యాటర్ కి వస్తే... సౌందర్య ప్రస్తుతం అక్షయ్ కుమార్, అభిషేక్ బచ్చన్, రితీష్ దేశ్‌ముఖ్, నర్గీస్ ఫక్రీ, జాక్వెలీన్ ఫెర్నాండెజ్, సోనమ్ బజ్వాతో పాటు హౌస్‌ఫుల్ 5 షూటింగ్‌లో బిజీగా ఉన్నారు.

# అన్నయ్య మరణంతో వదిన ఆరోగ్యం దెబ్బతింది!



దివంగత లెజెండరీ సింగర్ ఎస్.పి బాలసుబ్రమణ్యంతో సిస్టర్ కం గాయని శైలజ బాండింగ్ ఎంతో ప్రత్యేకమైనది. అన్నయ్య సారథ్యంలో చెల్లులు ఎన్నో పాటలు పాడారు. ఎస్పీజీ హోస్ట్ చేసిన ఎన్నో షోలను ఆమె ముందుండి నడిపించారు. అప్పుడప్పుడు ఒకరిపై ఒకరు సరదాగా జోకులు సైతం వేసి శ్రోతల్ని అలరించడం అన్నా-చెల్లికే దక్కింది. అయితే కరోనా వైరస్ తో బాలసుబ్రహ్మణ్యం మరణించిన తర్వాత ఆ బుల్లి తెర షోలో ఏదో తెలియని వెలతి కనిపిస్తూనే ఉంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో శైలజ..ఎస్పీబీ గురించి మరికొన్ని విషయాలు పంచుకున్నారు. ఆవేంటో ఆమె మాటల్లోనే.. కరోనా అనేది ఒకటి వస్తుందనీ, అది మాకు అన్నయ్యను దూరం చేస్తుందని మేము ఎంతమాత్రం ఊహించలేదు. అది మా కుటుంబానికి తీరని విషాదాన్ని మిగిల్చింది. అన్నయ్య 51 రోజుల పాటు ఇబ్బందిపడ్డారు. ఒక్కోరోజు ఆయన ఆరోగ్యం గురించి ఒక్కోటి చెప్పేవారు. తాను కోలుకున్న తరువాత మళ్లీ పాడగలుగుతానా? అని అన్నయ్య అక్కడివారిని అడుగుతూ ఉండేవారట. ఆ సమయంలో కూడా ఆయన పాట గురించే ఆలోచించారు. ఆయన కోలుకోవాలని ప్రపంచమంతా ప్రార్థించింది. కానీ ఆయన పాడలేని పరిస్థితి అనేది రాకుండా, అలా పాడుతూ వెళ్లిపోవడమే ఒక రకంగా మంచిదేమో అనిపిస్తుంది. నిజానికి మా అన్నయ్యతో పాటు మా వదినకి కూడా కరోనావచ్చింది. ఆయన బెడ్ కి దగ్గరలోనే ఆమె బెడ్ ఉండేది. కానీ అక్కడ ఏం జరుగుతున్నది ఆమెకి తెలియదు. చరణ్ ను మాత్రమే అనుమతించేవారు. ఆ తరువాత వదిన కోలుకున్నారు. కానీ అన్నయ్య విషయంలో అలా జరగలేదు. అన్నయ్య ఇక లేరని అంటే వదిన నమ్మలేదు . ఆయన లేస్తాడని అనేవారు. మా అందరికంటే ఎక్కువగా ఆమె ఎఫెక్ట్ అయ్యారు. చాలా డిప్రెషన్ లోకి వెళ్లిపోయారు. ఆరోగ్యపరంగా చాలా దెబ్బతిన్నారు అని తెలిపారు.

# సమంత 'సిటాడెల్: హనీ బన్నీ' ఎలా ఉందంటే?




సమంత రూత్ ప్రభు, వరుణ్ ధావన్ ప్రధాన పాత్రల్లో నటించిన వెబ్‌సిరీస్ "సిటాడెల్: హనీ బన్నీ". రూసో బ్రదర్స్ తీసిన సిటాడెల్ అనే అమెరికన్ సిరీస్ కు ఇండియన్ అడాప్షన్ ఇది. 'ఫ్యామిలీ మ్యాన్', 'ఫర్జీ' 'గన్స్ అండ్ గులాబ్స్' వంటి సక్సెస్ ఫుల్ సిరీస్‌లతో అలరించిన దర్శక ద్వయం రాజ్ %డ% డీకే ఈ స్పై యాక్షన్ థ్రిల్లర్ ను రూపొందించారు. ఇందులో కేకే మేనన్, సిమ్రాన్, తలైవాసల్ విజయ్, సికందర్ ఖేర్, షకీబ్ సలీమ్ కీలక పాత్రలు పోషించారు. 'ఫ్యామిలీ మ్యాన్ 2' తర్వాత సామ్ నటించిన సిరీస్ కావడంతో తెలుగు ఆడియన్స్ లో ఆసక్తి నెలకొంది. ఎట్టకేలకు సైలెంట్ గా అమెజాన్ ప్రైమ్ వీడియో ఓటీటీలో స్ట్రీమింగ్ కు వచ్చేసిన ఈ సిరీస్ ఎలా ఉందో తెలుసుకుందాం. సిటాడెల్: హనీ బన్నీ' కథంతా 1992 – 2000 మధ్య కాలంలో ముంబై, నైనిటాల్ నగరాలలో ప్రధానంగా జరుగుతుంది. నటి అవ్వాలని కలలు కనే హనీ (సమంత) ముంబైకి పారిపోయి వస్తుంది. ఇండస్ట్రీకి రావడానికి కష్టపడుతున్న ఆమెకు స్టంట్ మాస్టర్ బన్నీ (వరుణ్ ధావన్) తో పరిచయం ఏర్పడుతుంది. వారి మధ్య స్నేహం చివరికి ప్రేమగా మారుతుంది. అయితే బన్నీ తనని పెంచి పెద్ద చేసిన బాబా (కే కే మీనన్) నేతృత్వంలోని ప్రైవేట్ సీక్రెట్ ఏజెన్సీకి గూఢచారిగా రహస్య జీవితాన్ని గడుపుతుంటాడు. తనకు కూడా ఏజెంట్ గా ట్రైనింగ్ ఇవ్వమని హనీ కోరడంతో, అయిష్టంగానే బాబా ఆమెను తన టీంలో చేరడానికి అనుమతిస్తాడు. కఠినమైన ట్రైనింగ్ తర్వాత ఆమె వారితో కలిసి మిషన్లలో పాల్గొంటుంది. డాక్టర్ రఘు (తలైవాసల్ విజయ్) రూపొందించిన వెపన్స్ ప్రోగ్రామ్ ను అడ్డుకోడానికి ప్రత్యర్థి గూఢచారి సంస్థ అయిన సిటాడెల్ చేపట్టిన ఆపరేషన్ తల్వార్‌ను విధ్వంసం చేయడం బాబా సీక్రెట్ ఏజెన్సీ మెయిన్ మిషన్. ఒక పెద్ద యాక్సిడెంట్ తర్వాత హనీ చనిపోయిందని బన్నీతో సహా అందరూ నమ్ముతారు. కానీ ఆమె బ్రతికే ఉంటుంది. నదియా అనే తన బిడ్డతో కలిసి జీవిస్తూ ఉంటుంది. అయితే హనీ, ఆమె కూతురిని చంపడానికి బాబా తన మనుషులను పంపిస్తాడు. మరోవైపు చాలా ఏళ్ళ తర్వాత హనీ బతికే ఉందని తెలుసుకున్న బన్నీ.. ఆమెను వెతుక్కుంటూ విదేశాల నుంచి బయలుదేరుతాడు. ఈ క్రమంలో అతనికి ఎదురైన పరిస్థితులు ఏంటి? హనీ తన కుమార్తెను కాపాడుకోడానికి ఎలాంటి ఫైట్ చేసింది? చివరకు హనీని బన్నీ కలిశాడా? ఒకవైపు బాబా ఏజెన్సీ, మరోవైపు సిటాడెల్ ఏజెన్సీ వెతుకుతున్న అర్మార్డ్ అనే వస్తువు ఏంటి? అనేది తెలియాలంటే ఈ సిరీస్ చూడాల్సిందే. 'సిటాడెల్: హనీ బన్నీ' సిరీస్ ను 6 ఎపిసోడ్స్ గా తీసుకొచ్చారు. ఒక్కో ఎపిసోడ్ నిడివి సుమారు 50 నిముషాలు ఉంది. పైన చెప్పుకున్న కథను నాన్–లీనియర్ స్క్రీన్‌ప్లేతో నడిపించారు రాజ్ అండ్ డీకే. ప్రతి ఎపిసోడ్ ను రెండు భాగాలుగా.. ఒకటి 1992లో, మరొకటి 2000 సంవత్సరంలో జరుగుతున్నట్లు చూపించారు. ప్రెజెంట్ స్టోరీని, ఫ్లాష్ బ్యాక్ తో కనెక్ట్ చేస్తూ ఎలాంటి గందరగోళం లేకుండా చూపించే ప్రయత్నం చేసారు. అయితే రొటీన్ స్టోరీ కావడం, ఎమోషన్స్ పెద్దగావర్కౌట్ అవ్వకపోవడం ఈ సిరీస్ కు మిక్స్డ్ రెస్పాన్స్ రావడానికి కారణమయ్యాయి. అన్ని స్పై యాక్షన్ థ్రిల్లర్స్ మాదిరిగానే ఈ సిరీస్ లోనూ యాక్షన్ సీన్స్ ఆకట్టుకుంటాయి. కాకపోతే పెద్దగా ట్విస్ట్‌లు లేకపోవడం.. ఛేజింగ్ సీన్స్ రొటీన్‌గా ఉండటం ప్రతికూలంగా మారింది. ప్రపంచాన్ని శాసించే శక్తిగల అర్మార్డ్ ను దక్కించుకోవడానికి చేసే ప్రయత్నాలు.. వాటిని సిటాడెల్ టీం అడ్డుకోవడం.. అలానే ప్రధాన పాత్రల్లో నెగెటివ్ షేడ్స్ బయట పడటం.. అర్మార్డ్ ను దక్కించుకోవడానికి హనీ, బన్నీలు ఎత్తుకు పైఎత్తులు వేసుకోవడం వంటివి ఇంట్రెస్ట్ కలిగిస్తాయి. సమంత ఏజెంట్ గా శిక్షణ తీసుకోవడం.. మధ్య మధ్యలో కొన్ని ట్విస్టులు థ్రిల్ కు గురి చేస్తాయి. చివరి అర గంటలో వచ్చే యాక్షన్ సీక్వెన్స్ హైలైట్ గా నిలిచింది. బన్నీ పాత్రలో వరుణ్ ధావన్ ఆకట్టుకున్నాడు. హనీ పాత్రకు సమంత న్యాయం చేసింది. యాక్టింగ్ తోనే కాదు.. యాక్షన్ సీన్స్ లోనూ అదరగొట్టింది. 90స్ ప్రారంభంలో సమాజంలో మహిళల పరిస్థితి ఎలా ఉండేదని ఆమె పాత్ర ద్వారా చూపించారు. వరుణ్ – సామ్ ల మధ్య కెమిస్ట్రీ బాగా కుదిరింది. ఇద్దరి మధ్య వచ్చే లిప్ లాక్ సీన్స్, పాపతో ఉండే సన్నివేశాలు ఆకట్టుకుంటాయి. టెక్నికల్ గా ఈ సిరీస్ రిచ్ గా ఉంది. కెమెరామెన్ పనితనాన్ని మెచ్చుకొని తీరాలి. బ్యాగ్రౌండ్ స్కోర్ కూడా బాగుంది. ఓవరాల్ గా 'సిటాడెల్: హనీ బన్నీ' సిరీస్ లో 'ఫ్యామిలీ మ్యాన్' రేంజ్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ ఎక్స్పెక్ట్ చేసిన వాళ్ళకి నిరాశ కలిగిస్తుంది. ఎమోషన్స్ కూడా వర్కౌట్ అవ్వలేదు. నిడివి కూడా చాలా ఎక్కువ అనిపిస్తుంది. సెకండ్ సీజన్ కోసం ఎదురు చూసేలా స్ట్రాంగ్ పాయింట్ తో ఈ సిరీస్ ను ఎండ్ చెయ్యలేదు. అందుకే ఒక యావరేజ్ థ్రిల్లర్ సిరీస్ చూసిన ఫీలింగ్ ఇస్తుంది. యాక్షన్ సీన్స్ ఇష్టపడేవారు.. సమంతను స్పై ఏజెంట్ గా చూడాలనుకునేవారు ఈ సిరీస్ చూసి ఎంజాయ్ చెయ్యొచ్చు.

# మహేష్ ఇలా సర్ ప్రైజ్ ఇచ్చాడేంటీ..



టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు.. ప్రస్తుతం దర్శకధీరుడు రాజమౌళితో చేయబోయే సినిమా కోసం మేకోవర్ చేసుకునే పనిలో ఉన్నారనే విషయం తెలిసిందే. ఎన్నడూ చూడని విధంగా SSMB 29లో మహేష్ లుక్ ఉండనున్నట్లు అర్థమవుతోంది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ దశలో సినిమా ఉండగా.. రాజమౌళి షూటింగ్ లొకేషన్స్ ను ఫిక్స్ చేసే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది. రీసెంట్ గా కార్తికేయతో ఆఫ్రికా వెళ్లి వచ్చారు జక్కన్న. అయితే మహేష్ మాత్రం తనను తాను ఫుల్ గా మేకోవర్ చేసుకుంటున్నారు. గుబురు గడ్డం, లాంగ్ హెయిర్ తో కనిపిస్తున్నారు. అది కూడా పబ్లిక్ కమ్ సినిమా ఈవెంట్స్ లో కాదు. కేవలం ఎయిర్ పోర్ట్ లో ఎప్పటికప్పుడు దర్శనమిస్తున్నారు. ఆ సమయంలో ఆయన లుక్స్ క్యాప్చర్ అవుతుండగా.. నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఇప్పుడు మహేష్ బాబు మాట్లాడిన వీడియో సడెన్ గా సోషల్ మీడియాలో ప్రత్యక్షమైంది. తెగ చక్కర్లు కొడుతోంది. అందులో గ్రీన్ కో గ్రూప్ ఎండీ అనిల్ కుమార్ చలమలశెట్టికి మహేష్ బాబు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. "మీకు 50వ పుట్టినరోజు శుభాకాంక్షలు అనిల్ గారు. నాకు తెలిసిన దయగల వ్యక్తులలో మీరు ఒకరు. ఈ రోజు, రేపు మరియు ఎప్పటికీ మీ ఆనందాన్ని నేను కోరుకుంటున్నాను. ఈ ప్రత్యేకమైన రోజు మీతో జరుపుకోవడానికి వేచి ఉండలేను చీర్స్!" అని మహేష్ వీడియోలో తెలిపారు. అర్ధరాత్రి ఆ వీడియోను షూట్ చేసినట్లు తెలుస్తోంది. అయితే అనిల్ కుమార్ కపుల్ తో మహేష్, నమ్రత ప్రస్తుతం మాల్దీవుల్లో ఉన్నారు. రీసెంట్ గా వారు నలుగురూ బీచ్ లో దిగిన పిక్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీంతో అనిల్, మహేష్ కుటుంబాల మధ్య సన్నిహిత సంబంధాలు ఉన్నట్లు అర్థమైంది. ఇప్పుడు మహేష్ ఆయనకు స్పెషల్ విషెస్ చెబుతున్న వీడియో వైరల్ గా మారింది. వీడియోలో ఏం మహేష్ చెప్పారో పక్కన పెడితే.. ఆయన లుక్ పై ఫ్యాన్స్ ఇప్పుడు నెట్టింట రెస్పాండ్ అవుతున్నారు. వీడియోలో మందపాటి గడ్డం, ఫుల్ జట్టుతో మహేష్.. అల్ట్రా స్టైలిష్ మోడ్ లో కనిపిస్తున్నారు. బ్లాక్ కలర్ టీ షర్ట్ లో ఓ రేంజ్ లో ఉన్నారు. దీంతో మహేష్ లుక్ అదిరిపోయిందని ఆయన అభిమానులు చెబుతున్నారు. ఎవర్ గ్రీన్ ప్రిన్స్ అంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. ఏజ్ పెరుగుతున్నా.. మహేష్ మాత్రం అదే లుక్స్ తో ఆకట్టుకుంటున్నారని అంటున్నారు. అదే సమయంలో SSMB 29 అప్డేట్ కోసం వెయిటింగ్ అంటూ సందడి చేస్తున్నారు.

Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R P Publications, #6-3-1880,Vanasthalipuram,Ranga Reddy(Dist),Hyderabad, Telangana 500070. Published at H.NO. 2-50, Shankar palli, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor : K PRAVEEN KUMAR. Phone number 9177920459 , email : prajakshetram1@gmail.com , https://prajakshetram.in , RNI NO. TELTEL/12330